

ఫోన్ : 564397 & 564398
తంతి : BAPALALCO

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.



ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాదు – బుధవారం – 4-6-1986 – సంపుటం: 73 – సంచిక: 62 – పుటలు: 8 – వెల: 70 పైసలు – ★ HYDERABAD EDITION

పరిపాలనా సంస్కరణలపై ఆగస్టు 15-న ప్రకటన: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 3:

అవినీతిని నిర్మూలించి, పాలనా యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా పనిచేసేట్లు తీర్చిదిద్దటానికి ఆ వేళ "మౌలిక సంస్కరణలు" తేవాలనిరాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ రామారావు వెల్లడించారు.

ఆగస్టు 15వ తేదీ నాటికి పరిపాలన సంస్కరణలను ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రివర్గ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు విలేఖరులకు నేడు ఈ విషయం తెలిపారు.

దుస్తులకే కమిటీ నివేదిక మంత్రివర్గం పరిశీలించిందని మంత్రి వర్గం అనుమతితో ఈ నివేదికపైప్రజల నుంచి మూడనలు స్వీకరించాలని నిర్ణయించామని ఆయన చెప్పారు.

ఇందుకోసం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని వివిధ పార్టీలు, వర్గాలవారితోసహా ఈ కమిషన్‌కు పరిపాలన సంస్కరణలపై జూలై ఆఖరులోగా మూడనలుచేయాలని కమిషన్ 15రోజుల లోపలు తుది నిర్ణయాలు చేస్తుందని ఆయన వివరించారు.

వేతనసంఘం నివేదిక

వేతన సంఘం నివేదిక దాదాపుగా పూర్తికావచ్చిందని ఒక ప్రశ్నకు బదులుగా ఆయన చెప్పారు.

కాపనపక్ష సమావేశాల గురించి అడిగగా ఇంకా ఆ విషయం ఆలోచించలేదని తర్వాతచెబుతానని ముఖ్యమంత్రి చెప్పారు.

జూన్ 6 నుంచి అయిదు జిల్లాలలో ఎన్టీఆర్ పర్యటన

ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు పశ్చిమ గోదావరి, కృష్ణా, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో వారుగు రోజుల పర్యటనకు 6వ తేదీన ఇక్కడి నుండి బయలుదేరి వెడుతున్నారు.

ఆయన ముఖ్యంగా ఈ జిల్లాలలో గిరిజన ప్రాంతాలను సందర్శిస్తారు. పట్టాలు కూడాలు, వస్త్రాలు పంచిపెడతారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గిరిజన పాఠశాల భవనాలకు ప్రారంభోత్సవంచేస్తారు.

జూన్ 9న తిరిగి హైదరాబాదుకు బయలుదేరే ముందు విశాఖపట్నంలో ఐదు జిల్లాల కలెక్టర్లు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్లు, గిరిజన సంక్షేమ శాఖాధికారులతో సమావేశమవుతారు.

చెరకు దర టన్ను రు. 205

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 3:

ఎనిమిది పాయింట్ ఐదుశాతం రికవరీ ఉన్న చెరకు ఈ సంవత్సరం టన్నుకు 205 రూపాయలు చొప్పున ధర ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

కేంద్రం ఈ సంవత్సరం 175రూపాయలు ప్రకటించగా వివిధ రాయితీలతో కలిపి 205 రూపాయల ధర ప్రకటించాలని నిర్ణయించినట్లు సమావేశం తర్వాత ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు విలేకరులకు తెలిపారు.

గత సంవత్సరం కేంద్రం ప్రకటించిన ధర 165 రూపాయలు కాగా రాష్ట్రం 195 రూపాయల ధర ఇచ్చిందని ఆయన చెప్పారు.



నగరానికి రాష్ట్రపతి రాక: ఘన స్వాగతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 3:

మూడురోజులపాటు రాష్ట్రంలో పర్యటననిమిత్తం నగరానికివచ్చిన భారత రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్‌కు నేటి సాయంకాలం బేగంపేటవిమానాశ్రయంలో గవర్నర్ కుముద్‌బెన్ జోషి, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, నగర మేయర్ శ్రీ వ్రకాశరావు ఘనంగా స్వాగతం చెప్పారు.

భారత వైమానిక దళానికి చెందిన విమానంలో శ్రీ జైల్‌సింగ్‌తో పాటు ఆయన కుటుంబసభ్యులు, మరియు కేంద్రమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు కూడా వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్‌కు తన మంత్రి వర్గ సహచరులను, అధికారులను, అనధికారులను పరిచయం చేశారు.

రాష్ట్రపతికి వ్యక్తిగతసిబ్బందిని పరిచయం చేస్తూ, శ్రీ ఎన్టీఆర్ "హిందూ మహిళల సమాన ఆస్తిహక్కు బిల్లుపై రాష్ట్రపతిగారు సంతకం చేసినందుకు నాహృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇది ఒక చారిత్రాత్మకమైన కార్యము"అని వ్యాఖ్యానించారు.

రాష్ట్రపతికి స్వాగతం చెప్పడానికి పదిన్నరకల్లా పలువురు మంత్రులతో పాటు శాసనసభ స్పీకర్ శ్రీ నారాయణరావు, మాజీ ముఖ్యమంత్రి డా॥ మర్రి చెన్నారెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ ఉపేంద్ర ప్రభృతులు కూడావున్నారు.

కేరళ మంత్రివర్గంలో ఖాళీలు: ఈ వారంలో నేమర్తి

కొచ్చిన్, జూన్ 3

శ్రీ వయలార్ రవి శ్రీ ఎం.పి. గంగాధరన్ రాజీనామాలవల్ల మంత్రి వర్గంలో ఏర్పడిన ఖాళీలో నియమింపబడే కొత్త కాంగ్రెస్(ఐ) మంత్రులు ఈవారంలోనే ప్రమాణ స్వీకారం చేయనున్నట్లుముఖ్యమంత్రిశ్రీ కె. కరుణాకరన్ మంగళవారం ఇక్కడ పునరుద్ఘాటించారు.

ఢిల్లీనుండి రాగానే ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మంత్రుల ప్రమాణ స్వీకారానికి తేదీ నిర్ణయించబడిన వెంటనే వారిపేర్లను ప్రకటిస్తామని చెప్పారు.

శ్రీవయలార్‌రవివిలేఖరిగిమంత్రివర్గంలోకి తీసుకోవాలని కాంగ్రెస(ఐ) అధిష్టాన వర్గం కొత్తగా ఏర్పడిన ఆదేశం ఇచ్చిందా అని ప్రశ్నించగా శ్రీ రవివి తిరిగి మంత్రి వర్గంలోకి తీసుకునే సమస్యతోపాటు ఏ సమస్యపైనా అధిష్టానవర్గం ఇచ్చితమైన ఆదేశాలేవీ ఇవ్వలేదని ఆయన తెల్పాడు.

ఈ విషయాలన్నిటిలోను తగు నిర్ణయాలు తీసుకోవడానికి అధిష్టాన వర్గం తనకు లోగడ అధికారం ఇచ్చిందని, అందులో ఎటువంటి మార్పు లేదని ఆయన చెప్పాడు.

కడప, కర్నూలు జిల్లాలలోనే "బంద్"

హైదరాబాద్, జూన్ 3:

రాయలసీమ సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు కడప జిల్లా ఎర్రగుంట్ల, కర్నూలు జిల్లా నంద్యాలలో దుకాణాలు పూర్తిగా మూసివేసి "బంద్" పాటించారు.

రాయలసీమ ప్రాంతానికి నదీజలాల కేటాయింపు అవసరంపై ప్రభుత్వం, ప్రజల దృష్టిని ఆకర్షించటానికి సమితి బంద్‌కు పిలుపు ఇచ్చింది.

అనంతరం, చిత్తూరు జిల్లాలో బంద్ పాటించలేదని అధికార సమాచారం తెలిపింది. కర్నూలు, కడపలలోని ముఖ్య మార్గాలలో ఆర్టీసీ బస్సులు నడవలేదు. అనంతపురం, చిత్తూరు జిల్లాలలో మాత్రం బస్సులు మామూలుగా తిరిగాయి. పోలీసులు అన్ని ప్రాంతాలలో సంచార గస్తీ నిర్వహణలను నియమించారు.

ఆర్టీసీ వారు కర్నూలులో సంధ్యా సమయం ముందు జాగ్రత్త చర్యగా బస్సులు నడపలేదు.

పారిశ్రామికులకు వడ్డీ రేట్ల తగ్గింపు?

న్యూఢిల్లీ, జూన్ 3

పరిశ్రమలకు యిచ్చిన అడ్వాన్సులపై వడ్డీరేట్లు తగ్గింపు, విదేశీ మారకద్రవ్య నిలువదనలపట్టం సంస్కరణ విషయాన్ని కేంద్రం పరిశీలిస్తోందని ఆర్థికమంత్రి శ్రీ వి.పి. సింగ్ ప్రకటించాడు.

అపోసియేటెడ్ బాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 66వ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ ఎగుమతుల అభివృద్ధికి అవసరమైన రంగాల గుర్తింపు విషయాన్ని పరిశీలిస్తామని శ్రీ రాజీవ్ అధ్యక్షతలోని సంఘం పరిశీలిస్తుందని, త్వరలో ప్రతిపాదనలు ప్రకటిస్తారని ఆయన అన్నాడు.

కష్టమ్స్, ఎక్సయిజు సుంకాలను పారిశ్రామికులు పరిగా చెల్లించే విధంగా ఒక పథకాన్ని ప్రభుత్వం నెలలోపుగా ప్రకటించగలదని కూడా శ్రీ సింగ్ అన్నాడు.

బాంకు అడ్వాన్సులపై వడ్డీరేటును 2శాతం తగ్గించాలని అపోథమ్ అధ్యక్షుడు శ్రీ ఆదార్య చేసిన డిమాండును ప్రస్తావిస్తూ రిజర్వుబ్యాంకు గవర్నర్‌ను సాధ్యసాధ్యాలు పరిశీలించమని కోరినట్లు ఆయన తెలిపాడు.

తొలుత విందు సమావేశంలో మాట్లాడిన పరిశ్రమలమంత్రి శ్రీ జివారి పారిశ్రామికాభివృద్ధి సాధన నిమిత్తం ప్రభుత్వం ప్రస్తుత విధానాలు కొన్నిటిని మార్పు చేయనున్నదని అన్నాడు. అయితే కార్పొరేట్ రంగం దరలు తగ్గింది వినియోగదారునికి ప్రయోజనం చేకూర్చాలని ఆయన అన్నాడు.

విదేశీ మారకద్రవ్య నిలువదనలపట్టం సంస్కరణల విషయంలో చిత్తశుద్ధాంకు నివేదికను పరిశీలిస్తున్నామని, పట్టంలోని ఇబ్బందికరమైన అంశాలను తొలగించటానికి సిద్ధంగావున్నామని అర్థికమంత్రి శ్రీ వి.పి. సింగ్ అన్నారు. ఈవిషయంలో పారిశ్రామికుల సూచనలను ఆయనకోరాడు.

విదేశీ భారతీయుల పెట్టుబడులను ఆకర్షించటానికి తగిన పథకాన్ని ప్రభుత్వం సిద్ధంచేస్తుందని ఆయన అన్నాడు.

పారిశ్రామికుల డిమాండ్లపై పోషకవారంనాడు ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తుందని అంటూ అన్ని డిమాండ్లు ఆమోదం పొందటంలేదని శ్రీ సింగ్ హెచ్చరించాడు. ప్రతిమంగళ, శుక్రవారం వివిధ ప్రాంతాల పారిశ్రామికులను కలుసుకుంటూనే ఆయన అన్నాడు. ఎగుమతులను ప్రోత్సహించినా మిడి పదార్థాలవంటి దిగుమతులను నిలిపివేయమని ఆయన అన్నాడు.

చిన్నతరహా పరిశ్రమలకు మరో 7 వస్తువులు

న్యూఢిల్లీ, జూన్ 3:

చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహంకల్పించే వుద్దేశ్యంతో కేంద్రం చిన్నతరహా పరిశ్రమలలో ఉత్పత్తి చేయటానికి మరొక 7 వస్తువులను రేటాయించింది. రిజర్వుజాబితానుండి 14 వస్తువులను తొలగించింది.

కొత్తగా కేటాయించిన ఏడువస్తువుల్లో సింథెటిక్‌సిరప్‌లు, పాదరక్షలకు పువయోగించే పోత పోసిన రబ్బర్ సోల్స్ మున్నగునవి వున్నాయి.

నదీజల వివాదాల పరిష్కారానికి కేంద్రం కృషి

బెంగుళూరు, జూన్ 3:

దేశంలోనిఅన్నినదీజలాలను పూర్తిగా వినియోగించుకోవటానికి వీలుగా అంతర్రాష్ట్రీయ జలవివాదాలను పరిష్కరించాలని కేంద్రం ఆసక్తితోవుందని కేంద్ర నీటిపారుదల మంత్రి శ్రీ శంకరానంద్ తెలిపాడు.

తెలుగుగంగపై ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర అధికారుల సమావేశం వలన అరాష్ట్రాల సమస్య పరిష్కారం కాంక్షిస్తున్నట్లు తెలుస్తుందని ఆయన అన్నాడు. నిలిపుతులో యిష్టాగోష్టి సమావేశంలో ఆయన కేంద్రజల సంఘం ప్రణాళికా సంఘం ఆమోదం తెలపకపోయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు గంగ నిర్మాణం చేపట్టి, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నాడు. అయితే సముద్రంలోకి నీరు వృధాగా పోవటం అన్యాయమని ఆయనఅన్నాడు.

తెలుగు గంగ వివాదం పరిష్కారం కావటానికి అధికార, నీటి పారుదల మంత్రిత్వ శాఖ, ప్రధాని స్థాయిలో ప్రయత్నాలు సాగుతున్నాయని శ్రీ శంకరానంద్ అన్నాడు.

ప్రాంతీయ స్థాయి నీటి పారుదల, జలవనరుల మంత్రుల సమావేశాలు జూన్ 6, 12, 14, 20 లలో ఈశాన్య జోన్: బొంబాయి, మద్రాసు, పాట్నాలలో జరుగుతాయని ఆయన చెప్పాడు.

తదుపరి జూలై 7న జాతీయ స్థాయి సమావేశం జరుగుతుంది.

సాంఘిక సంక్షేమ ఉద్యోగుల ఆందోళన విరమణ

హైదరాబాదు, జూన్ 3:

రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ శాఖ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికిగాను చేస్తున్న సమ్మెను ముఖ్యమంత్రి యిచ్చిన హామీ దృష్ట్యా ప్రస్తుతానికి విరమించారని ఎ.పి. ఎస్టేట్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పూర్ణచంద్రరావు తెలిపాడు.

కడుపు నొప్పి



అందరి ప్రముఖుల తీర్పులను ఒకే ఫలకంపై చెక్కిస్తే, పక్షపాతం లేకుండా పుండుటమే గాక, చౌకగా అయిపోతుంది!

తెలుగు సచివ సంహితి ప్రాంగణం

మంత్రులకు బంజారా హిల్స్‌లో ప్రత్యేక కాలనీ: 40 ఇళ్లు నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 3

మంత్రులకు ప్రత్యేక కాలనీ "తెలుగు సచివ సంహితి ప్రాంగణం" నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం యిటీవల నిర్ణయించింది. మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు సచివాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ బంజారాహిల్స్ 12వ రోడ్డులో మంత్రులకోసం 40 భవనాలు నిర్మించనున్నట్లు తెల్పాడు.

మంత్రులందరికీ సంయుక్తంగా రక్షణ కల్పించడానికి ఈ కాలనీ దోహదం చేయగలదని 800 గజాల స్థలంలో నిరాడంబరంగా దిన్నభవనాలు నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పాడు. బంజారాహిల్స్‌లోగల ప్రభుత్వ స్థలాన్ని ఈ కాలనీ నిర్మాణం కోసం ఉపయోగిస్తారు.

మంత్రుల నివాసగృహం దిగువ అంతస్తులో రెండుపడక గదులు, పై అంతస్తులో ఒక ఒక పడకగది వుండగలవని శ్రీ రామారావు చెప్పాడు.

సిబ్బందికి సొంత ఇల్లు ఎక్కడున్నా...

ఇకనుండి స్వంతఇండ్లువున్న ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వంనుండి ఋణంతీసుకొని దేశంలో ఎక్కడైనా ఇల్లుకట్టుకున్న వారికి ప్రభుత్వ నివాస గృహాలు కేటాయించరాదని మంత్రివర్గం నిర్ణయించినట్లు శ్రీ రామారావు తెల్పాడు.

ప్రస్తుతం అలా ఎవరికైన ఇల్లు కేటాయించబడి వుంటే, వారిని ప్రభుత్వ నివాస భవనం నుండి 3 నెలల్లో ఖాళీ చేయించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించింది. ప్రభుత్వానికి భవనాల అవసరం చాలా వుందని, అందువల్ల ఈ నిర్ణయం తీసుకొన్నట్లు శ్రీ రామారావు వివరించాడు.

"అనంతపురాన్ని ఆదుకోండి"

ప్రకృతి వికటాట్టహాసం నుండి అనంతపురం జిల్లాను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నిధికి రెండు రూపాయల టికెట్లు విక్రయంద్వారా ప్రత్యేక నిధి సమకూర్చాలని నిర్ణయించినట్లు శ్రీ రామారావు చెప్పాడు. అనంతపురం తీరా ఎదారిగా మారిపోయే ప్రమాదం వుందని అంటున్నారని, అందువల్ల ఆ జిల్లాను ఆదుకోవటమే కర్తవ్యం వుందని ముఖ్యమంత్రి అన్నాడు.

రూ. 2 విలువగల టికెట్లు విక్రయం జూన్ 15వ తేదీనుండి అక్టోబర్ 12వ తేదీ వరకు జరుగుతుందని ఆయన వివరించాడు. టికెట్ల డ్రా విజయదశమినాడు జరుగుతుంది ఇందులో ప్రథమ బహుమతిగా ముఖ్యమంత్రి కారు ఇస్తారు. ద్వితీయ బహుమతులు రెండు మారుతి కార్లు ఇస్తారు. ఇంకా మోటారు సైకిళ్ళు టెలివిజన్‌లు బహుమతుల్లో వున్నాయి.

రూ2టి టికెట్లు విక్రయంద్వారా వసూలయ్యేమొత్తం అంతా అనంతపురంజిల్లాకు ఇస్తారు. ప్రజలు ఉదారంగా టికెట్లు కొని అనంతపురం జిల్లాను ఆదుకోవాలని శ్రీ రామారావు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ స్థలాలను ఇక నుండి బహిరంగ వర్గాలకు బదిలీ, ఇంతవరకికేటాయించనవాటి నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చెప్పాడు. రు. 6 మెట్రోపాలిటన్ ఆదాయం రాబడివారంలా నిర్మాణవర్గాల నిర్మాణం కింద కేటాయిస్తారని ముఖ్యమంత్రి పేర్కొన్నాడు.

వాతావరణం

హైదరాబాద్, జూన్ 3
గరిష్టఉష్ణోగ్రత 37.6 డిగ్రీలు
కనిష్టఉష్ణోగ్రత 27 డిగ్రీలు
గాలిలో తేమ 59 శాతం

2 ప్రయివేటు వైద్యకళాశాలల ఆస్తులు స్వాధీనం

హైదరాబాద్, జూన్ 3

దార్ ఉస్ సలామ్ ఎడ్యుకేషన్ ట్రస్టు ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీల ఆధ్వర్యంలో నడుస్తున్న వైద్య కళాశాలలో 1984-85 1985-86 సంవత్సరాలలో అభ్యర్థుల ప్రవేశానికి సంబంధించి అక్రమాలు జరిగాయని క్రైంబ్రాంచి సి.ఐ.డి. దర్యాప్తులో వెల్లడయినట్లు పోలీసువర్గాలు తెలిపాయి.

దార్ ఉస్ సలాం ఎడ్యుకేషన్ ట్రస్టుకు ఎం.పి. శ్రీ సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ అధ్యక్షుడుగాను ఎం.ఎల్.ఎ. డాక్టర్ విజాత్ రసూల్‌ఖాన్ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీకి డాక్టర్ ఏడమ్స్ అధ్యక్షులుగా శ్రీ కె. డి. క్రిస్టోఫర్ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. శ్రీ ఒవైసీ ఎం. ఐ.ఎం పార్టీ అధ్యక్షుడు కూడా. దర్యాప్తు సందర్భంగా నగరంలోని 12 బాంకులలో దార్ ఉస్ సలాం ట్రస్టు, ఎం. ఐ. ఎం. పార్టీ జమచేసిన రు.95,09,975.51 పోలీసులుస్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తుపూర్తయి, కోర్టులోజు లలో చార్జీషీటు దాఖలుకానున్నది. అలాగే ఎ.పి. క్రిస్టియన్ మెడికల్ సొసైటీకి చెందిన రు. 60 లక్షల బాంకుబాలాలు స్తంభింపజేసి, భవనాలు, ప్రయోగశాల పరికరాలు, వర్నిచర్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసుకావలాలో వుంచారు. డా॥ ఏడమ్స్, శ్రీ కె. డి. క్రిస్టోఫర్‌లపై చార్జిషీటు దాఖలు చేశారు.

అసలు కథ ఇది

ఈ రెండు కళాశాలలు 1983 ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థల (ప్రవేశ నియమాలు, కేపిటేషన్ ఫీ నిషేధం) చట్టాన్ని ఉల్లంఘించాయని రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి ఫిర్యాదుచేశారు.

దార్ ఉస్ సలాం ఎడ్యుకేషన్ ట్రస్టు "డక్కన్ కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్" ప్రారంభించామని, అది మైనారిటీల ప్రయోజనాలకోసమని, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధితమని పత్రికలలో ప్రకటించింది.

1984-85 సంవత్సరంలో ఎం.బి.బి.ఎస్‌లో ప్రవేశంకోసం అనేక మంది తరిగి చెల్లించబడని వడ్డీతో రు. 500 లతో పాటు దరఖాస్తులు చేశారు.

విద్యార్థులనుండి సంస్థ రూ. 50 వేల నుండి రూ. 2.5 లక్షల వరకు కేపిటేషన్ ఫీజుకోరింది. ప్రభుత్వ ప్రవేశ నిబంధనలలో ప్రతిభను కూడా పరిగణించలేదు. ఫీజు చెల్లించలేనివారు కూడా మంచి మార్కులు పొందినా ప్రవేశం పొందలేక పోయారు.

అంతేగాక ముస్లింలు కానివారికికూడ యీ ఫీజు చెల్లిస్తే ప్రవేశం కల్పించినట్లు దర్యాప్తులో వెల్లడయింది. పైగా ఉస్మానియా విశ్వ విద్యాలయానికి అనుబంధితమని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించినట్లు తెలిసింది. ఆ విధంగా వంచన మోసానికి పాల్పడిందని పోలీసు వర్గాలు తెలిపాయి.

ఇదిలా వుండగా రూ. 13 లక్షల కళాశాల నిధులు ఎం. ఐ. ఎం. పార్టీ ఖాతాలకు బదిలాయించారు. 1985 మే, జూన్‌లలో రెండు బాంకులలో ఖాతాలు ప్రారంభించిన ఎం. ఐ. ఎం. పార్టీ 5 2442-60. రు. 61,84,453-85 జమ చేసి, 1985 నవంబరులో మొత్తం రూ. 72 66 435-10 ఉపసంహరించిందని పోలీసుల కథనం.

కళాశాల నిధులను పార్టీకి వినియోగించుకుని దుర్వినియోగానికి పాల్పడ్డారని, పోలీసులు ఆరోపించారు. దర్యాప్తులో సంస్థకు చెందిన అనేక ఆస్తులను క్రైం బ్రాంచి, సి. ఐ. డి. వాడు కనుగొన్నాడు.

నిప్పానిలో మహారాష్ట్ర జనతా శాసన సభ్యుని అరెస్టు

బెల్గాం, జూన్ 3:

ఇక్కడ రెండవబ్యుందల సత్యాగ్రహంలకు నాయకత్వం వహించవలసిన మహారాష్ట్ర శాసనసభ్యుడు శ్రీ విఠల్ అహ్మద్ (జనతా)ను పోలీసులు నిప్పాణి సమీపంలో అరెస్టు చేశారు.

మరికొన్ని అరెస్టులు జరుగవచ్చు, శ్రీ విఠల్‌ను మహారాష్ట్రలోని పంగ్లీకి తీసుకొని వెళ్ళటం జరుగుతుందని బెల్గాం పోలీసుసూపరింటెండెంట్ శ్రీ కె. నారాయణ్ వెల్లడించాడు.

శ్రీ అహ్మద్‌ను అరెస్టుచేసిన మీదట సత్యాగ్రహం నిమిత్తం యక్కడచేరిన మహారాష్ట్ర ఏకీకరణసమితి కార్యకర్తలు శాంతియుతంగా వెళ్ళిపోయారు.

గంగపై ముఖ్యమంత్రులచర్చ ప్రమాదకరం: చంద్రబాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 3

తెలుగుగంగపై ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో చర్చించిన విధంగానే, కర్నాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో కూడా చర్చించి, వారి అభిప్రాయాలను తెల్సుకొని బచావత్ అవార్డు ప్రకారం ఈ సమస్య పరిష్కారానికి దోహదం చేయాలని, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు నేడిక్కడ సూచించారు.

ప్రధానమంత్రి తెలుగుగంగ విషయంలో ఆంధ్రప్రదేశ్ వాదనలో వున్నదని చెప్పాక, మన రాష్ట్ర అధికారులు ఢిల్లీవెళ్ళి వివరణలు యిచ్చాక కూడా కేంద్ర జలవనరులమంత్రి శ్రీ బి. శంకరానంద్ ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటుచేయడాన్ని శ్రీ చంద్రబాబు విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ తీవ్రంగా విమర్శించాడు.

ముఖ్యమంత్రుల సమావేశంవల్ల ఈ సమస్యలో ఆగాదం పెరిగి, జాతీయసమైక్యతకే ప్రమాదం వాటిల్లేముప్పువుందని శ్రీ చంద్రబాబు హెచ్చరించాడు. ముఖ్యమంత్రుల సమావేశంలో వారివారివాదాలు చెప్పుకుంటూరని, మనం అవలు వివాదం లేదంటున్నామని శ్రీ చంద్రబాబుతెల్పాడు. ఇది వివిధ రాష్ట్రాలకు సంబంధించిన మనిషిత సమస్యఅని. అందువల్లప్రధాన మంత్రి కర్నాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల అభిప్రాయాలను కూడా తెల్సుకొని ఒక నిర్ణయానికి రావడం సముచితం కాగలదని శ్రీ చంద్రబాబు చెప్పాడు.

తెలుగుగంగ, బచావత్ అవార్డు పూర్వాపరాలను గురించి శ్రీ చంద్రబాబు ప్రస్తావించి ప్రాజెక్టునిర్మాణ ప్రారంభంలో ప్రధాని ద్వారా మన ముఖ్యమంత్రికి చెప్పిన సమస్యించబడినప్పుడు కూడాలేని అభ్యంతరాలను తర్వాత లేవనెత్తారని అన్నాడు.

తెలుగుగంగ గురించి ఇప్పుడు లేవనెత్తుతున్న అభ్యంతరాలు కొత్త ఏమీ కాదని బచావత్ అవార్డు యిచ్చే ముందు వచ్చిన అభ్యంతరాలే ఇప్పుడు కూడా వస్తున్నాయని శ్రీ చంద్రబాబు అన్నాడు. మిగులునీటి ఆధారంగా ప్రాజెక్టు నిర్మించుటనే అధికారం మనకు వుందని ఆయన వాదించాడు.

పార్లమెంటు ఉభయ సభల్లోను మన రాష్ట్ర సభ్యులు ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడు కేంద్రమంత్రి శ్రీ శంకరానంద్ పాక్షిక దృష్టితో ఒకపక్షం వహించారని శ్రీ చంద్రబాబు ఆరోపించాడు. అధికారులు వివరణలు యిచ్చాక కూడా శ్రీ శంకరానంద్ ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయడంవల్ల అనుమానాలకు అస్కారం ఏర్పడిందని శ్రీ చంద్రబాబు తెల్పాడు. ఈసమస్య పరిష్కారంలో ప్రధానమంత్రి తోడ్పడాలని తెలుగుగంగకు వెంటనే ఆమోదం యివ్వాలని శ్రీ చంద్రబాబు కోరాడు.

బచావత్ అవార్డు అమలు బాధ్యత కేంద్రానిదే: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 3

కృష్ణా నదీజలాల వివాదంపై బచావత్ ట్రిబ్యూనల్ యిచ్చిన అవార్డును అమలు జరిపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నేడు స్పష్టం చేశారు.

తెలుగుగంగ ప్రాజెక్టుకు సంబంధించి నంతవరకు అసలు వివాదమే లేదని, అటువంటప్పుడు చర్చలకు వెళ్ళవలసిన అవసరంలేదని మంత్రివర్గ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

బచావత్ అవార్డు ఆధారంగా ప్రస్తుత వివాదంపై ప్రధానమంత్రి తన నిర్ణయం ప్రకటించాలని ఆయన కోరారు. ప్రధాని చెప్పిన దానిని ఒప్పుకుంటానని విలేకరులు అడగగా ఆయన అన్నాడు. ఎల్లా చెబుతాడు కమీషన్ అవార్డు ఉంది కదా అని ఆయన అన్నాడు.

ప్రధాన రాష్ట్రానికి వచ్చినప్పుడు రాష్ట్రఅధికారులు కేంద్రఅధికారుల మధ్య సమావేశం జరిగిందని తర్వాత రాష్ట్ర బాధకలో పన ఉందనికూడా ప్రధాని అన్నారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆ తర్వాత ఢిల్లీలో మళ్లీఅధికారులస్థాయి సమావేశం జరిగిందని వారడిగిన వివరణ ఎన్నింటికో రాష్ట్రం సమాధానాలు ఇచ్చిందని తెలిపాడు.

అటువంటప్పుడు లేని వివాదంలోనికి మళ్లీ చర్చలకు పిలవడమేమిటని ఆయన ప్రశ్నించాడు.

ముఖ్యమంత్రుల సమావేశానికి ప్రధాని కూడా అధ్యక్షత వహించడంలేదని విమర్శించారు. కర్నాటక ఉంగా ఆ రాష్ట్రానికి చెందిన శ్రీ శంకరానంద్ ఇరిగేషన్ మంత్రిగా ఉండటంవల్ల తమ పార్టీవారి అభిప్రాయమని ఆయన చెప్పాడు. తమ సభ్యులు పార్లమెంటులో కూడా ఈ విషయమై ప్రశ్న లేవనెత్తారని అన్నాడు.

ఆర్.సి. నం. యస్ 4/291/84 తేది 26-5-86

భూసేకరణల చట్టములోని సెక్షన్ 6 ముసాయిదా డిక్లరేషన్

భూసేకరణల చట్టము సెక్షను 6 క్రింద ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తమ విధంగా తెలియజేస్తున్న దిగువ వెవ్వబడిన మలమీదపల్లె గ్రామమందు 2 ఎకరముల 51 సెంట్లు గల భూమి ప్రజోపయోగ కార్యాలకు అనగా అర్థికంగా వెనుకబడిన వారికి/షెడ్యూల్ తెగల వారికి యిండ్ల స్థలములు యిచ్చుటకు భూములుగా వున్నవి మరియు అదే చట్టము సెక్షన్ 3, 7 ల క్రింద గాండ్లపెంట మండల రెవెన్యూ అధికారి నియామకము జరిగింది. ఆయన పదవ చట్టం క్రింద కలెక్టరు విధులను నిర్వహిస్తూ అదే చట్టము సెక్షను 17 లోని ఉప సెక్షను 1 క్రింద పదవ భూమి సేకరణకు అధికారము చేపట్టవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్‌చే ఆదేశితులైనారు మరియు చట్టము లోని సెక్షను (9) 1 వ ప్రకారం ఈ నోటీసు ప్రకటించినది 15 రోజుల తరువాత పదవ భూమిని స్వాధీన పరచుకోవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశిస్తున్నారు. పదవ భూమికి సంబంధించిన ప్లాను గాండ్లపెంట మండల రెవెన్యూ అధికారి వారి కార్యాలయములో వున్నది. ఆఫీసుల వేళలో ఎప్పుడైనా పరిశీలించవచ్చును.

షెడ్యూలు

జిల్లా : అనంతపురం గ్రామము : మలమీదపల్లె మండలము: గాండ్లపెంట

భూసేకరణ పల్లపుభూమి లేక మెట్టా భూమి ఇనాంలేక పొరొంతోకు సీరియల్ నెం. లేక సయిమాన్ నెం.	పట్టా నెం. పట్టాదారుని పేరు	తుత్తదారుని పేరు	సేకరింత వలసిన స్థలము మచాడుగా	సాగుభూమి లేక బంజరు
141-7పి	1) వెంకటరమణ 2) తిమ్మారెడ్డి		1-29	సాగుభూమి
141-8పి	1) రామక్రిష్ణారెడ్డి 2) వెంకటరెడ్డి		0-25	"
141-9పి	1) శివారెడ్డి 2) సుబ్బిరెడ్డి		0-40	"
141-10పి	1) నారాయణరెడ్డి 2) చిన్న నారాయణరెడ్డి		0-57	"
			2-51	

(సం) బి. నరశింహరావు,
జిల్లా కలెక్టరు

సాహిత్య మాసపత్రిక

"భారతి" చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

5 - ఎ నమూన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సమాచారం 19-23ఎకరాల విస్తీర్ణంగల భూమి ప్రజాహితకార్యాలకు అంటే శ్రీరాం సాగర్ ప్రాజెక్టు క్రింద నున్న కాలువ నం. 8/83 యం. నం. 11/0 నుండి 12/0 వరకునిమిత్తము అవసరమైవుందని భూసేకరణ చట్టంలోని 3, 7వ భాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉప కలెక్టరు భూసేకరణ విభాగము పెద్దపల్లి గారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసినదిగా ఆదేశింపబడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6 వ విభాగం క్రింద ఇచ్చుమాలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ విభాగపు (1) (2)వ ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఆ చట్టంలోని 9 వ విభాగపు (ఎ)వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆదేశించియున్నారు. ఆ భూమి ప్లాను ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ, విభాగము, పెద్దపల్లిగారి కార్యాలయంలో ఉంచడమయింది. దానిని కార్యాలయ పనివేళలలోని ఏ సమయంలోనైనా తనిని చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కరీంనగర్ మండలము: మంథని గ్రామం: లక్కెపూరు గుమునూరు

సర్వే నంబరు	ఖస్కి లేక తరి	విస్తీర్ణం	పట్టాదారు మరియు అనుభవదారు	సాగుభూమి లేక బంజరు భూమా
1	2	3	4	5
			లక్కెపూరు గ్రామము	
272	ఖస్కి పట్టా	2-38	వ: తూర పల్లయ్య	సాగుభూమి
269	"	3-39	వ: కార్నె పల్లయ్య కొత్తరావు దాందయ్య కొత్తకొండ రంగారావు	"
267	"	1-12	వ: గాడె పల్లయ్య తండ్రి పల్లయ్య గాడె గొడు తండ్రి పల్లయ్య	"
258	"	2-13	వ: చౌదరి లక్ష్మయ్య	"
259	"	2-07	వ: చౌదరి లక్ష్మయ్య	"
254	"	4-03	వ: గుండవదుగు రాజమ	"
260	"	0-01	వ: మిట్ట గట్టయ్య	"
270	"	0-21	వ: ఎదుకల ఎల్లయ్య	"
255	"	0-17	వ: చౌదరి లక్ష్మయ్య	"
253	"	1-26	వ: ఎదుకల ఎల్లయ్య	"
మొత్తము 19-17ఎకరములు				
			గుమునూరు గ్రామము	
226	ఖస్కి పట్టా	0-06	వ: బందుపట్ల రాంరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	"

(సం) ప్రత్యేక ఉప కలెక్టరు,
భూసేకరణ విభాగము, పెద్దపల్లి యూనిట్

తెలుగు సమాచారం. CIPR No. 1741/Ad. I/C2/86

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎన్నికైన కాలేజీ లెక్చరర్లు

హైదరాబాదు, జూన్ 3:

రాష్ట్ర ప్రభుత్వం యీ క్రింది విశ్వవిద్యాలయ కళాశాలల అధ్యాపకులకు అవార్డులు యివ్వతూనికి ఎంపిక చేసింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొ. ఎల్. బి. కె. శాస్త్రి, డా. ఎం. శ్రీ రామారావు, శ్రీ ఎన్. అర్. పాగి, ప్రొ. ఎస్. వేంకటేశ్వరరావు అంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన డా. బి. వేంకటేశ్వరరావు, డా. ఎం. రాజ్‌రెడ్డి, జె. ఎస్. టి. యు కి చెందిన ప్రొ.ఎస్. లక్ష్మీనారాయణ, ప్రొ. కంద్ర మౌ ళి. కాకతీయ వర్సిటీకి చెందిన ప్రొ. కోవెల సుప్రసన్నాచార్య, ప్రొ॥ ఎస్. వాగ భూషణశర్మ, వాగార్థనవర్సిటీ, అనంత కళాశాలకు చెందిన ప్రొ॥ వై. రాధాకృష్ణ, శ్రీ కాశీ వి శ్వేశ్వరరావు ఉస్మానియావర్సిటీకి చెందిన ప్రొ. ఇ.జి. వరమేశ్వరన్, ప్రొ. కె.డి.అళియంకర్, ప్రొ.పి. రామచంద్రరావు, ప్రొ.ఎన్.వి. అర్.ఎల్.ఎన్. రావు, కృష్ణదేవరాయ వర్సిటీకి చెందిన డా.కె. వెంకటరెడ్డి, ప్రొ. ఎస్. రఘునాథశర్మ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొ.పి. వెంకటరామయ్య, ప్రొ.ఎస్.వి. కె. లక్ష్మణ్, ప్రొ.పి. రామచంద్ర నాయుడు, పయ్యావ్ బాబియుద్దీన్‌అహ్మద్, అంధ్ర విశ్వ విద్యాలయ ప్రాంత కళాశాలలకు చెందిన శ్రీఎన్. బి. వి. ఎస్. మూర్తి (రాజమండ్రి), శ్రీ ఎన్. బంగారురాజు (భీమవరం), విస్టర్ మేరీ పెటాన్ (వాల్తేర్), శ్రీ వి. హనుమంత రావు (కాకినాడ), శ్రీ వేంకటేశ్వర వర్సిటీ ప్రాంత కళాశాలకు చెందిన డా. వి. బాలసుబ్రహ్మణ్యం (పుత్తూరు), మే జర్. బి. పాపారావు (తిరుపతి), శ్రీమతి కమలా మీనన్ సుబ్రహ్మణ్(తిరుపతి). ఉస్మానియా ప్రాంత కళాశాలకు చెందిన శ్రీమతి సత్యమ్మ భరద్వాజ్ (హైదరాబాద్) డా. డి. దామోదర్ (నాగార్జున సాగర్) డా. ఎ. ఆగయ్యదాస్ (హైదరాబాద్) శ్రీ కె. వెంకట రత్నం (ఖమ్మం) శ్రీ ఎం. వి. శ్రీనివాసరావు (కోదాడ) ప్రాచ్యకళాశాలకు చెందిన శ్రీ ఎస్. ఎల్. నరసింహ మూర్తి (హైదరాబాద్) శ్రీ వి. భరత శర్మ (విజయనగరం) శ్రీ కె. వేంకటాచార్య (వరంగల్లు) జూనియర్ కళాశాలలకు చెందిన శ్రీ ఎస్ రాజయ్యగుప్త (బుచ్చుకొంది), డా. జి. రామచంద్రయ్య (కాచిగూడా) శ్రీ ఇమాన్యుయేల్ (హైదరాబాద్) శ్రీ సి. వి. సుదర్శనరావు (ఎండగండి) శ్రీ పి. మధుసూదనరావు (పాలకొండ) శ్రీ పి. హెచ్. శేషారత్నం (కొప్పూరు) శ్రీ ఎం. కె. కృష్ణారెడ్డి (కర్నూలు) శ్రీ కె. ముద్దయ్య (కర్నూలు) డా. ఎస్.కె. మహబూబ్‌బాషా (బంగారుపాలెం) శ్రీ వి. పి. కృష్ణారావు (కుల్లూరు).

మాజీ ఎం.పి.కి కత్తిపోట్లు

బంకురా (వ.బె.), జూన్ 3 -

పార్లమెంటులో జనతాపార్టీ మాజీ సభ్యులు డా. బిజయ్‌కుమార్ మొండలేసు ఆయన నివాసగృహం వద్ద ముగ్గురు దుండగులు కత్తితో పొడిచారని పోలీసులు చెప్పారు. అస్పత్రిలో చేర్చిన ఆయన పరిస్థితి ఆందోళన కరంగా ఉంది.

నేరస్తులు ముగ్గురు పట్టుబడ్డారు.

టివిలో ఈరోజు

సాయంకాలం 6-40. ఎన్.టి.ఫిల్మ్. యాదగిరి నరసింహ జయంతి ఉత్సవం. లలితవందేగీతం-శ్రీవిష్ణు, వార్తలు భరత నాట్యం డా. పద్మాసుబ్రహ్మణ్యం.

జాతీయ కార్యక్రమాలు

8-40 హిందీవార్తలు. చొటేబాబ్ (సీరియల్). ఇంగ్లీషువార్తలు. మాకాలీన రాజకీయంతి. హాండిసీరిజాల్.

ఇన్‌స్పెక్టర్ జిందేకు హైదరాబాద్‌లో సత్కారం

హైదరాబాదు, జూన్ 3

అంతర్జాతీయ వేర్పుడు వార్లెస్ శోధ రాజాను రెండుపార్టు అరెస్టు చేసి, దేశ మంతటా పేరు తెచ్చుకొన్న ఇన్‌స్పెక్టర్ ఏమ్. బి. జిందేను హైదరాబాదులోని పేషనల్ పోలీసు అకాడమీ ఆహ్వానించి సత్కరించారు. వార్లెస్ శోధరాజాను, అతని అనుచరుడు డేవిడ్‌హార్‌ను పట్టుకోవడానికి తాను అవలంబించిన పద్ధతులను శ్రీ జిందే ఐ. పి. యస్. ప్రొబేషనర్లకు వివరించారు.

అనంతరం అకాడమీ డైరెక్టర్ శ్రీ ఎ. ఎ. అరి జిందే విశిష్టసేవలను కొనియాడుతూ మెమెంటోను బహూకరించారు.

జర్నలిస్టుల ప్రతినిధివర్గం యూరప్ పర్యటన

లండను, జూన్ 3

అఖిలభారత వర్కింగు జర్నలిస్టుల సమాఖ్య ఆధ్వర్యాన 32 మందిసభ్యుల ప్రతినిధి వర్గం జూన్ 19న ఢిల్లీనుండి బయలు దేరి యూరప్‌లోని లండన్ పారిస్ ఫ్రాంకుఫర్టు, జ్యూరిచ్, జిన్వీ, బ్రసెల్సు, అమ్‌స్టర్ డామ్, బోహియా, వార్సా పట్టణములు సందర్శిస్తున్నారు. అయా దేశాల లోని జర్నలిస్టుల స్థితిగతులను అవగాహన చేసుకొంటు, భారత దేశం జర్నలిస్టు ఉద్యమం యొక్క ప్రాముఖ్యతనును తెలుపుతూ చర్చలు సాగించగలరు. పై ప్రతినిధి వర్గంలో ఆంధ్ర రాష్ట్రం నుండి శ్రీ పి.వి.యన్. శర్మ. (లండను) పాల్గొంటున్నారు. వీరు గత 33 సంవత్సరాలుగా పాత్రికేయులుగా ఆంధ్ర ప్రభ, ఎస్సు ప్రెసెల్ లండను విలేకరిగా యిటీవలి వరకు పని చేసి యున్నారు. అనేక ప్రజా వ్యాసాలలో పాల్గొని జాతీయవాదిగా 2 సార్లు జైలు శిక్ష అనుభవించి వక్త గాను, ప్రజా ఉద్యమాల అర్థనయిజకుడుగాను వున్నారు.

విద్యుత్ మోటారు వాహనం

బొంబాయి, జూన్ 3:

మనదేశంలో మొదటిసారిగా విద్యుత్‌శక్తితో నడిచే మోటారువాహనాన్ని ప్రవేశపెడుతున్నారు. "బాటెలెక్" అనే కంపెనీ దీన్ని తయారుచేసింది. వచ్చేనెలలో ఈ విద్యుత్ మోటారు వాహనం భారత నగరాలలో కనబడుతుంది.

మహారాష్ట్ర పారిశ్రామిక పెట్టుబడులసంస్థ బ్రిటన్‌కు చెందిన "కేబిల్ ఫామ్" అనే కంపెనీతో కలిసి ఈ విద్యుత్ మోటారు వాహనం తయారు చేసింది.

"బాటెలెక్" ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీమతి కాంతాథర్టీ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఈ విద్యుత్ కార్లకు, కాలుష్యమనేది వెలువడదని, నిర్వహణఖర్చు స్వల్పమని చెప్పారు. మొదటగా రెండు టన్నులవరకు తీసుకొనిపోగల రవాణావాహనాలు, పాల సరఫరా వ్యాన్‌లను ప్రవేశపెడతారు.

ఎ. సి. బి. వలలో బందెలదొడ్డి అధికారి

హైదరాబాద్, జూన్ 3:

గోషామహల్ బందెలదొడ్డి నుండి ఒక దూడను విడుదలచేయటానికి ఒక వ్యక్తివద్ద రు. 150 లంచం పుచ్చుకుంటున్న పోలీసు సూర్యనారాయణను అవినీతి నిరోధక శాఖ వారు పట్టుకున్నారు.

వారు అయనను పట్టుకున్న సమయంలో బల్లిపొరుగులో రు 855 లభించాయి. వాటికి సరైన లెక్కలు అయన చెప్పలేక పోయాడు. అయన నివాసము, లెక్కలు సరిగా నిర్వహించటంలేదు.

★ 21 వేల మంది అమెరికన్లకు ఎయిడ్స్

వాషింగ్టన్, జూన్ 3:

ప్రాణాపాయకరమైన ఎయిడ్స్ వ్యాధి, దానికి సంబంధించిన వ్యాధులు అమెరికాలో అందరూ అనుకుంటున్న దానికన్నా బాగా ఎక్కువగా ఉన్నాయని వాల్ స్ట్రీట్ జర్నల్ బ్రాసింది. స్వలింగ సంపర్కం కలవారికి ఈ వ్యాధి వస్తున్నది.

21 వేల మంది అమెరికన్లు ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్నారని, వారిలో దాదాపు సగం మంది చనిపోయేస్థితిలో ఉన్నారని ఈ పత్రిక బ్రాసింది.

ఇదిగాక ఎయిడ్స్‌కు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నవారు లక్ష మొదలుకుని రెండు లక్షల దాకా ఉంటారు.

వీరు కాకుండా మరో 10 లక్షలు-20 లక్షల మంది అమెరికన్‌లలో ఎయిడ్స్ వ్యాధి కాని ఎయిడ్స్‌కు సంబంధించిన వ్యాధులుకాని తెచ్చిపెట్టేయాంటీ బాడీస్ ఉన్నాయి. వీటి వల్ల 5 శాతం మంది 25 శాతం కేసులలో ఎయిడ్స్ వ్యాధి. 25 శాతం కేసులలో ఎయిడ్స్‌కు సంబంధించిన వ్యాధులు వచ్చేప్రమాదం ఉన్నది.

అరాఫత్‌పై మిలిటరీ అధికారుల తిరుగుబాటు

అమ్మాన్, జూన్ 3:

పాలస్తీనా అధికారుల తిరుగుబాటు వర్గానికి నాయకత్వం వహిస్తున్న జనరల్ అబూనాయిమ్, అరాఫత్‌ను పి.ఎల్.వో. లోని మిలిటరీ విభాగం "అల్‌ఫతా"నాయకత్వం నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించాడు. మూడుగంటలపేపు జరిగిన జనరల్ మిలిటరీ కౌన్సిల్ రహస్య సమావేశానంతరం యీ వివరం ప్రకటిస్తూ, మిలిటరీ విభాగంలోని "అల్ అసీషా" నాయకత్వం తాను చేపట్టబోతున్నట్లు అబూనాయిమ్ తెలిపాడు.

గతంలో పటామిలిటరీ ఇంటెలిజెన్స్ అధికారుగాను, జోర్డాన్‌లో మిలిటరీ కమాండర్‌గానువున్న అబూనాయిమ్‌ను గత ఏప్రిల్‌లో అరాఫత్ డిస్మిస్ చేశాడు. పటామిలిటరీ విభాగంనుండి అరాఫత్, అమవడుడు అబుజిహాద్‌ల సత్యత్వాలను పరిశీలించ వేస్తున్నట్లు ప్రకటనలో తెలిపాడు.

HINDUSTAN ZINC LIMITED
(A Govt of India Enterprise)

అగ్నిగుండాల లెడ్ ప్రాజెక్టు,
బండలమొత్తు

No. AE/M (Main)/T.Dam/86 Dt. 18-5-1986

టెండరు నోటీసు

"గుంటూరు జిల్లా, బండ్ల మొత్తు 522663, అగ్నిగుండాల లెడ్ ప్రాజెక్టు వద్ద టైలింగ్ డామ్‌ను దృఢపర్చుటకు" అవసరమైన నిర్మాణపు యంత్ర సామగ్రి కలిగియున్న అనుభవం ఆర్థిక పరిస్థితి, సాంకేతిక నైపుణ్యంగల రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి సీల్డు పర్సంటేజి రేటు టెండర్లు కోరబడుచున్నవి. వని అంచనా విలువ రు. 1.4 లక్షలు. పనిని 5 మాసములలో పూర్తిచేయవలెను. టెండరు డాకు మెంట్లను రు. 100/- వంతున హిందుస్థాన్ జింక్ లిమిటెడ్, బండ్ల మొత్తు, పేర్న వగదుగా లేదా దీనిమీద డ్రాఫ్టురూపంలో చెల్లించి, (తిరిగి ఇవ్వబడదు) ఏ పని దినమునందైనను, ఆఫీసుపని వేళలలో 26-6-86 పా. 3 గం.ల వరకు మేనేజర్ (సైపన్) వారి ఆఫీసు, హిందుస్థాన్ జింక్ లిమిటెడ్, అగ్నిగుండాల లెడ్ ప్రాజెక్టు, బండ్ల మొత్తునుండి పొందవలెను. ధరావత్తు రు. 2,400/- డిమాండు డ్రాఫ్టు రూపంలో, కర్ణిక టెండరు ఫారమంతో పాటు జతపర్చవలెను. లేటుగా టెండర్లు త్రోసివేయబడును. టెండర్లను మాసరంటెండెంట్ ఆఫ్ మైన్స్, అగ్నిగుండాల లెడ్ ప్రాజెక్టు, బండ్లమొత్తు వారి ఆఫీసులో 26-6-1986 పా. 3.25 వరకు స్వీకరించి, అదేరోజు (26-6-86) పా. 3-30 గం.కు హాజరైన టెండరర్ల సమక్షంలో తెరవబడును. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ చే ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసుకోబడినది.

పి. ఎస్. సోలంకి
మేనేజర్ (మెయింటెనెన్స్)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

డిపో మేనేజరు కార్యాలయం
కొత్తగూడెం

ఇ2/ఇ1/1 (30)/84 కె. టి. డి. తేది. 24-5-1986

నోటీసు

కొత్తగూడెం డిపో నందు డ్రైవరుగా పనిచేయుచున్న శ్రీ యం. డి. పరీస్, స్టాఫ్ నెం. 36737, తేది. 4-5-1984 నుండి తన విధులకు గైరు హాజరగుచున్నందున, తేది. 24-9-84న, వారి ఇంటికి పంపిన రిజిస్టర్డు పోస్టులో రిటర్నుమెంటు వారిచే వాపసు పంపబడినది తదుపరి విచారణ నిమిత్తమై పంపిన నోటీసులు గూడ బట్వాడా కాకుండ తిరిగి వచ్చినందున, విచారణాధికారిగారు ఏక పక్షముగా విచారణ గావించి, నివేదికను సమర్పించియున్నారు.

విచారణ నివేదికలో యం. డి. ఏ. పరీస్ గారిపై మోపబడిన అధి యోగములన్నియు రుజువు కాబడినందున, తమను ఉద్యోగము నుండి ఎందుకు తొలగించరాదో పంజాబీ కోరుతూ తేది. 23-4-85న పంపిన షోకాజు నోటీసు గూడ బట్వాడా కాకుండ తిరిగి వచ్చినది.

ఇంతవరకు యం. డి. ఏ. పరీస్, 36737గారు కనీసం తమ అభ్యంతరాలైనా తెలియచరచలేదు.

ఇందుమూలముగా శ్రీ యం. డి. ఏ. పరీస్ 36737, డ్రైవరు తాము ఏదైనా విన్నవించుకోదలచిన యెడల, డిపో మేనేజరు కొత్తగూడెం గారికి ఈ నోటీసు ప్రకటితమైన ఏడు దినములలోగా, లిఖిత పూర్వకముగా సమర్పించు పక్షంలో గా కోరింపైనది. లేనిచో, తనిని ఉద్యోగము నుండి తొలగించి చేయబడు ఉత్తర్వులు జారీ చేయబడును.

ఇట్లు
డిపో మేనేజర్ కొత్తగూడెం

Rc No. S4/291/84 తేది: 26-5-86

భూసేకరణల చట్టములోని సెక్షన్ 4(1) ముసాయిదా నోటిఫికేషన్

దిగువ షెడ్యూలులో చెప్పబడిన భూమి అనంతపురము జిల్లా గాండ్లపెంట మండలము కాలూకా మలమీదపల్లె గ్రామములో వున్నటువంటిది ప్రజోపయోగము కార్యక్రమములకు అనగా మలమీదపల్లె మజరా బనానుచెర్వు పల్లెలోని ఆర్థికముగా వెనుకబడిన శాతుల వారికి/షెడ్యూల్డు తెగల వారికి ఇండ్ల స్థలముల నిమిత్తము కావలసిన భూములుగా వున్నందున 1923 భూసేకరణల నివారణ చట్టము మరియు 1984వ సం. 22వ సవరణ చట్టము క్రింద సవరించబడ్డ 1894 భూసేకరణ 1 సెక్షను 4 (1) ప్రకారము సంబంధితులందరికి నోటీసు ఇవ్వబడినది. మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నరు యిందు నిమిత్తమై గాండ్లపెంట రెవెన్యూ అధికారి గారిని మరియు ఆయన నియోగించిన, వారిని సదరు చట్టము సెక్షను 4:2లో చెప్పబడ్డ అధికారాలను వినియోగించుకో వలసినదిగా ఆదేశించారు.

ఈ నోటీసుయొక్క అవశ్యకతను గుర్తించుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నరు సదరు చట్టము 17 సెక్షనులోని ఉపసెక్షన్ (4) క్రింద షెడ్యూల్డులో నిర్దేశింపబడిన వ్యర్థగావున్న (బంజరు) లేదా పడ్డావు భూముల సేకరణకు చట్టము (5) లోని అంశాలు వర్తించవని నిర్దేశించారు.

షెడ్యూలు

జిల్లా : అనంతపురం గ్రామము : మలమీదపల్లె మండలం గాండ్లపెంట

భూమివివరణ పల్లపు భూమి లేక మెట్ట భూమి ఇనాం లేక పొరంతోకు సీరియల్ నం. లేక సయిమాన్ నెం.	పట్టా నెం. తుత్తదారుని పేరు పట్టాదారుని పేరు	సేకరింత వలసిన స్థలము మచాడుగా	సాగుభూమి లేక బంజరు
నెం. 141-7పి పర్కాడ పుంజి	1) వెంకటరమణ 2) తిమ్మారెడ్డి	1-29	సాగుభూమి
141-8పి	1) రామక్రిష్ణారెడ్డి 2) వెంకటరెడ్డి	0-25	"
141-9పి	1) శివారెడ్డి 2) సుబ్బిరెడ్డి	0-40	"
141-10పి	1) నారాయణరెడ్డి 2) చిన్న నారాయణరెడ్డి	0-57	"
		2-51	

(సం) బి. నరశింహరావు,
జిల్లా కలెక్టరు

అమెరికా దుస్సాహసాల ప్రమాదం

మాస్కో జూన్ 3

లిబియాపై అమెరికా దురాక్రమణ సామ్రాజ్యవాదం విజృంభణాన్ని ప్రపంచాన్నంతటికీ మరోసారి బట్టబయలు చేసిందని గోర్బచెవ్ ఉద్ఘాటించాడు. సోవియట్ ప్రభుత్వం అల్జీరియన్ విప్లవ నాయకత్వ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ సలాం జలూద్ తనను కలుసుకున్న సందర్భంగా గోర్బచెవ్‌పై విషయం చెప్పాడు.

సోవియట్ ప్రభుత్వం లిబియా నాయకులు ముమ్మర్ గడాఫీ పంపిన సందేశాన్ని గోర్బచెవ్‌కు ఆయన అందజేశాడు.

గత సంవత్సరం అక్టోబర్‌లో గడాఫీ మాస్కో వచ్చిన సందర్భంగా సంయుక్తంగా చేసిన విశ్లేషణ సరైనదని అమెరికా దాడి ధృవీకరించింది.

సమకాలీన ప్రపంచాధిపత్యవాద సిద్ధాంతం ఆధారంగా అమెరికా సామ్రాజ్యవాదం మౌలిక సామాజిక సంస్కరణలను పంచుకున్న దేశాల ప్రజలపై సాగించే ప్రతీకార చర్యలు ప్రపంచ శాంతి పెరిగిపోవడానికి ఒక ముప్పుగా మారుతుంది. ఇది అంతర్జాతీయ పరిస్థితిని తీవ్రతరంగా ఉద్రిక్తం చేస్తున్నది. లిబియా విప్లవం ఆశయాలను సోవియట్ అవలంబిస్తున్నది. లిబియా విప్లవ విజయాలను ఎవరూ గండి కొట్టకుండా రక్షించుకోవాలన్న లిబియా నాయకత్వం నిర్ణయాత్మకతను సోవియట్ దృఢంగా బలపరుస్తున్నది.

లిబియాపై అమెరికా సాయుధ దాడి దృష్ట్యా యితర శాంతిప్రియ, స్వతంత్ర దేశాలకు ముఖ్యంగా అరబ్ దేశాలలోని శక్తులకు ఏర్పడుతున్న పరిణామాలను గురించి ప్రత్యేకించి గోర్బచెవ్, అబ్దుల్ సలాం చర్చించాడు.

అమెరికా రాజకీయ సైనిక పరాజయాలవల్ల కొత్త దుస్సాహసాలకు పాల్పడే ప్రమాదం వుంది. అందువల్ల సామ్రాజ్యవాదులు దాడులు జరిపే అవకాశం వున్న దేశాలకు ప్రమత్తత, సహనం, అత్యున్నత స్థాయి రక్షణ పాటవం వుండాలి. అన్ని రూపాల పెత్తనాలను మాత్రబద్ధంగా ఎదిరించాలి, ఎందువల్లనంటే సామ్రాజ్యవాదం ఆయా దేశాలపై దాడులకు దీనిని పాటుగా చూపుతుంది కాబట్టి.

దీర్ఘకాలిక పాత్రపరిణామంగా లిబియాతో పరస్పర లాభదాయకమయిన ఆర్థిక సహకారాన్ని పెంపొందించి, లిబియా రక్షణ పాటవాన్ని పటిష్టం చేయడానికి సహాయపడుతుందని పరస్పర అంగీకృత సూత్రాల పాత్రపరిణామంగా దేశాల ప్రజలకు శాంతి భద్రతలకు సంబంధించి అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తతను పునరావృతం చేయడానికి సోవియట్ ఉద్ఘాటించాడు.

మిత్ర లిబియాకోసం తమ న్యాయమయిన ఆకాంక్షి పొందాలని సోవియట్ ఉత్తర్వు పంపిన గోర్బచెవ్ సందేశం ప్రజల్లో.

అణు యుద్ధంలోనే కాదు ఆయుధ పోటీలో కూడా గెలుపు అసాధ్యం : సోవియట్ శాస్త్రజ్ఞులమహాసభ

మాస్కో, జూన్ 3

అణ్వస్త్ర మహా విపత్తునకు వ్యతిరేకంగా పర్యావరణ్తులు ధారపోసి కృషి చేయాలని ప్రపంచంలోని శాస్త్రజ్ఞులందరికీ సోవియట్ శాస్త్రజ్ఞుల మహాసభ విజ్ఞప్తి చేసింది.

శాంతి సమస్యలు, యుద్ధ నిరోధంపై శాస్త్రజ్ఞుల జాతీయ స్థాయి ద్వితీయ మహాసభ ఈ పిలుపు నిచ్చింది. 47 దేశాలకు చెందిన శాస్త్రజ్ఞులు అతిథులుగా పాల్గొంటున్నారు.

"పాశ్చాత్య దేశాల పాలక వర్గాలు కలిసిపోయిన పర్యవసానం, ఆయుధ పోటీని పెంచే వందాని కొనసాగిస్తున్నాయి. ఈ విధానం అణుయుద్ధ మహా వినాశనం అవకాశాన్ని తప్పనిసరిగా పెంచుతోంది"

"అంతర్జాతీయ సంబంధాలలో ఏర్పడిన ప్రమాదకర పరిస్థితి దృష్ట్యా శాంతి కోసం ప్రపంచవ్యాప్త పోరాటాన్ని మరింత ఉధృతంచేయడం అత్యవసరం.

"ప్రకృతి సమతుల్యం పరిణామ న్యాయాలను అత్యవసరం చేస్తున్న శాస్త్రజ్ఞులం మేము యీ ఆధునిక ఆయుధాల వినాశకర శక్తిని గ్రహించాం. వీటి నుంచి రక్షణ అనేదిలేదు. ఎంతశక్తివంతమైన రక్షణ వ్యవస్థాన్ని వీటి నుంచి కాపాడలేదు. అందువల్ల అణు యుద్ధంలోనే కాదు, ఆయుధ పోటీలో కూడా గెలుపు అనేది అసాధ్యం."

అంతర్జాతీయ భద్రతను బలపెట్టడం యావత్ మానవాళి ముందున్న కర్తవ్యం. అందరి సంయుక్త కృషి ద్వారానే దీన్ని సాధించవలసివుంటుంది. పర్యవసానాన్ని తప్పించడం, ఆయుధాలను పరిమితంచేసి తగ్గించడం, ప్రాంతీయ సంఘర్షణలను పరిష్కరించడం, అందరికీ సమ్మతమైన భద్రతను ప్రత్యేక చర్యల ద్వారా యీ సంయుక్త కృషి సాగాలి. అణ్వస్త్ర నిరాయుధీకరణలో అణ్వస్త్ర పరీక్షలు సంపూర్ణంగా నిషేధించడం ఒక ముఖ్యమయిన చర్యకావాలి.

అణ్వస్త్రాలను ఎదుర్కొనేందుకు పెట్టుకున్న ఉద్రిక్త పరిస్థితులలో అంతర్జాతీయ సంబంధాల విషయంలో ఒక కొత్త మన నైతికత అవసరం అని శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

ఈ శతాబ్దం చివరిలోగా సామూహిక వినాశక ఆయుధాలను సంపూర్ణంగా రద్దు చేసేందుకు చారిత్రక కార్యక్రమాన్ని సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది. ఈ విధంగా అనుపమానమైన కొత్త వైఖరిని చూపింది.

ప్రపంచ నిర్మాణం ఆశయంకోసం వివిధ రాష్ట్రాల ప్రజల కృషిని ఏకీకృతం చేసేందుకు విశాల దృక్పథాన్ని విజయం యిన నిరాయుధీకరణ సుస్థిర శాంతి కలిగించి గలుగుతాయి. నిర్మాణాత్మక కార్యకలాపాలలోని ప్రతి రంగంలో అంతర్జాతీయ సహకారాన్ని సమగ్రంగా అభివృద్ధి పర్చడం సుసాధ్యం అవసరం కూడా దూర రోదసిని శాంతియుత ప్రయోజనాల కోసం వినియోగించడం ఆకలిని నిర్మూలించడం రోగాలను అంతమొందించడం వంటి రంగాలలో యీ సహకారం వుండాలి అని శాస్త్రజ్ఞుల విజ్ఞప్తి పేర్కొంది.

నగరంలో నేరాలు

హైదరాబాదు, జూన్ 3

విజయవాడ నుండి వచ్చి గాంధీనగర్‌లోని యింటిలో పని మనిషిగా పని చేస్తున్న లక్ష్మిఅనే 20 సంవత్సరాల యువతి 750 గ్రాముల బంగారు నెక్లెసు, బట్టలు, కొంత నగదు దొంగిలించి పారిపోయిందని తెలిసింది, చోరీ వస్తువుల విలువ మొత్తం రూ 15,360 ఇంటి యజమాని యిచ్చిన ఫిర్యాదుపై కేసును నమోదు చేసి మహేశ్వరం పోలీసులు తదుపరి చర్యలు చేస్తున్నారు.

గుంతకల్ నుండి వచ్చి కాకతీయ నగర్‌లోని యింటిలో పని చేస్తున్న ఈశ్వరమ్మ అనే 28 సంవత్సరాల యువతి. రూ మూడు నెల విలువ చేసే బంగారు గొలుసును దొంగిలించిందనే నేరారోపణపై ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు.

జాతీయ యువజనోత్సవాల సందర్భంగా ఎల్.బి. స్టేడియంలో సుజాతా గరల్స్ హైస్కూలు విద్యార్థినులు రిహార్సల్స్ చేస్తున్న దృశ్యం.

దిగుమతైన నూనెల కేటాయింపు పెంపు

న్యూఢిల్లీ, జూన్ 3:

ప్రభుత్వ వంటనూనె వ్యవస్థ ద్వారా సప్లయి చేయడానికి వచ్చే నెలకు రాష్ట్రాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు 56740 టన్నుల దిగుమతులయిన వంట నూనెలు కేటాయించినట్లు కేంద్రం ప్రకటించింది.

ఈ నెలలో రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రభుత్వ వంటనూనె వ్యవస్థ ద్వారా వంటనూనెకి కేంద్రం 49904 టన్నులను కేటాయించింది.

ఈ నూనెను చిల్లర అమ్మకాలకు చిన్న డబ్బాలలో ప్యాక్ చేయడానికి ప్రభుత్వరంగంలోని హిందుస్తాన్ కాకత్రెలాల వంట్లకు జూన్ నెలకు ఈ నెలలో కన్నా ఎక్కువగా 9835 టన్నులను కేటాయించినట్లుకూడా కేంద్రం ప్రకటించింది. ఈ డబ్బాలను సహకార సంస్థల ద్వారా విక్రయిస్తారు. ఈ సంస్థ ఈ నెల కేటాయించబడినమొత్తం 6800 టన్నులు.

జాతీయ యువజనోత్సవాల సందర్భంగా ఇక్కడ ఎల్. బి. స్టేడియంలో రిహార్సల్స్ చేస్తున్న శ్రీకాకుళం జిల్లా తప్పెడగుళ్ళ బృందం.

రీగన్ నిర్ణయానికి నాటో వ్యతిరేకత

హైఫాక్స్ కెనడా, జూన్. 3

మాస్కో పాల్ట్-2 అణ్వాయుధ పరిమితి ఒప్పందానికి కట్టుబడి వుంటూనికి వస్తే వలకాలని రీగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నాటో మిత్ర దేశాలు గట్టిగా వ్యతిరేకించాయి. గత ఆయుధాలకు సైతం అమెరికా, రష్యా ఆయుధ నియంత్రణలో ప్రధాన స్థానం సహించి. యూరోపులో ప్రాధాన్యం సంతరించుకున్న పాల్ట్-2 ఒప్పందం నాటో విదేశాంగ మంత్రుల అర్థసంవత్సర సమావేశంలో ప్రాధాన్యం సంతరించుకుంది.

16 మంది నాటో విదేశాంగ మంత్రుల తర్పులు గోప్యంగా వుంచుతారని భావిస్తున్నారు. కాని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ షుల్జ్, తదితర సభ్య రాష్ట్రాల ప్రతినిధులు గురువారం సమావేశంలో తీవ్రవాగ్యుద్ధం జరిగిందని అధికారులు వెల్లడించారు.

దేశం పార్టీకి కౌన్సిలరు రాజీనామా

ఆదోని, జూన్ 3

తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు మునిసిపల్ కౌన్సిలరు శ్రీ హిందూ షుల్షా విలేకరులతో చెప్పారు. చేర్మన్ నిరసనకు దారజీ. మునిసిపాలిటీలో అవకతవకలకు నిరసనగా తాను రాజీనామా చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

కౌన్సిలరు శ్రీ హిందూమల్షా అవినీతి ప్రకారం ఆయన గత కాలంలో అనేక కార్యాలు చేసిన ఫిర్యాదులను యిటు పార్టీగాని, అటు ప్రభుత్వం కాని పట్టించుకోలేదు. మునిసిపాలిటీ పరిధి భూముల దురాక్రమణ చర్యలు నానాటికీ మితిమీరుతున్నాయి. పట్టణ పారిశుధ్యం దిగజారింది. తక్కలాలకు సంబంధించిన నిబంధనలను ఎవరూ పాటించడం లేదు. ఈ అవకతవకలకు నిరసనగా గత ఏడాది ఆగస్టు 15న శ్రీ షా నిరాహార దీక్ష చేసినా మంత్రి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి చొరవవల్ల విరమించుకున్నారు.

పాత బస్టాండు మార్పుల చేర్పుల కోసం ఆదోని మునిసిపాలిటీ నిబంధనలకు వ్యతిరేకంగా తీర్మానం ఆమోదించి కాంగ్రెస్ ఎమ్మెల్యేకు అధికారం కట్టబెట్టిందని శ్రీ షా ఆరోపించారు. పరిశంగా తాను ప్రజల దృష్టిలో చులకనైపోయానన్నారు. ఈ విషయాన్ని తాను తెలుగుదేశం ఎంపీకి, పార్టీ అధ్యక్ష కార్యదర్శులకు తెలిపినా ఎవరూ శోకం చేసుకోలేదన్నారు.

కె.డి. ప్రభుత్వ విధానాలనుకూడా శ్రీ షా సూటిగా విమర్శించారు. ముఖ్యమంత్రి శ్రీ రామారావు తెలుగు గంగ వ్యవహారంపై కర్నాటకముఖ్యమంత్రితో సంప్రదింపులు జరపడానికి నిరాకరించడం సమంజసకాదన్నారు. ఉద్యోగుల విరమణ వయస్సు తగ్గింపు, కాసనపర్యుల పెన్షన్ రద్దు విషయాలలో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి చురకలు వేయడంవల్ల ప్రభుత్వ విధానాలు లోపభూయిష్టంగా వున్నట్టు దర్శనమవుతోందన్నారు. తెలుగుదేశం నాయకులు మాటిమాటికీ జాతీయ నాయకులను విమర్శించడంలో ఔచిత్యం లేదన్నారు.

స్థానిక హనుమాన్‌నగర్ కాలనీలో తాను నివసించినవారిని కాదని వేరే 200 మందికి స్థలాలు పట్టాలు ఇచ్చారని, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని షా విచారంవ్యక్తం చేశారు. ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి గట్టికృషి చేసినవారిలో తాను ఒకడినని. కార్యకర్తగా పార్టీకి సేవ చేయడానికి ముందుకువస్తే గుర్తించేవారు లేరని అవేదన వెల్లడించారు, తన రాజీనామా విషయాన్ని పార్టీ అధ్యక్షునికి తెలిపానని ఆయన చెప్పారు. (కం)

ఎం.బి.బి.యస్; బిడి.ఎస్. కోర్సులకు దరఖాస్తులు

హైదరాబాదు, జూన్ 3

మొదటి సంవత్సరం ఎం. బి.బి. యస్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలో జూన్ 18 నుండి జూలై 2 వతేదీ వరకు విక్రయిస్తారని అదేకాలంలో బి.డి.ఎస్. కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ప్రభుత్వ దంతవైద్య కళాశాల హైదరాబాద్‌లో విక్రయిస్తారని వైద్య విద్యా డైరెక్టరు శ్రీ రాజా రామమోహనరెడ్డి తెలియచేశారు.

పూర్తిచేసిన దరఖాస్తులను ఆయా కళాశాలలో జూలై 2 వ తేదీ వరకు స్వీకరిస్తారు.



ఆంధ్రపత్రిక పాఠకులకు చక్కటి అవకాశం!

కళ్యాణవేదిక

ఉచిత సర్వేనెంబర్ భూమి అనంతపురం జిల్లా చిలమత్తూరు మండలం మరూర అదెప్పల్లి తాండా లోని సర్వేనెంబర్ 968-1బి లో 2.00 ఎకరాల భూమి ఉచితంగా తెలియజేస్తున్న దిగువ చెప్పబడిన 2-00 ఎకరములు సర్కారు బంజరు గల భూమి ప్రజోపయోగ కార్యాలకు అనగా చిలమత్తూరు మండలం మరూర అదెప్పల్లి తాండాలోని మగాళీ కుటుంబీకులకు యిండ్లు కట్టుకొనుటకుగాను ఇండ్ల స్థలములు కేటాయించుట కొరకు భూములుగా వున్నవి మరియు అదేచట్టము సెక్షను 3,7ల క్రింద చిలమత్తూరు మండల రెవెన్యూ అధికారిగారిని నియామకం జరిగింది. ఆయన సదరు చట్టముక్రింద కలెక్టరుపక్షాన విధులను నిర్వహిస్తూ అదేచట్టము సెక్షను 17 లోని ఉప సెక్షను 1 క్రింద సదరు భూమి స్వాధీనపరచుట అధికారము చేపట్టవలసిన నదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చే ఆదేశితులైనారు మరియు చట్టములోని సెక్షను (9) 1 వ ప్రకారము ఈనోటీసు ప్రకటించబడిన 15 రోజుల తరువాత సదరు భూమిని స్వాధీనపరచుటకు వలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశిస్తున్నారు. సదరు భూమికి సంబంధించిన ప్లాను, మండల రెవెన్యూ అధికారి, చిలమత్తూరు వారి కార్యాలయములో వున్నది. అపీలు పేరలో ఎప్పుడైనా పరే తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : అనంతపురం గ్రామము : చిలమత్తూరు మరూర అదెప్పల్లితాండా మండలం : చిలమత్తూరు

భూమి వివరణ	పట్టా నెం. శుద్ధదాడుని పట్టాదారుని పేరు	సేకరించవలసిన స్థలము కుమారుగా	పాగుభూమి లేక బంజరు
పల్లపు భూమి లేక మెట్ట భూమి ఇనాము లేక పోరాంబోకు సీరియల్ నెం. లేక వయోమాన్ నెం. సర్వే నెం.			

సర్వే నెం. 968-1బి సర్కారు బంజరు			
	1) శ్రీమతి కె. నారెమ్మ లేట్ కరణం రామారావు భార్య	1-00	బంజరు
	2) కె. గంగిరెడ్డి తండ్రి కోటమీద ఆదిరెడ్డి		
	3) శ్రీ సంజయ్య తండ్రి చిన్నాదెన్న	1-00	
	3) శ్రీ లక్ష్మయ్య తండ్రి చిన్నాదెన్న		
	4) శ్రీ బయవ్వరెడ్డి తండ్రి చిన్నాదెన్న		
		2-00	

(సం) వి. దయాకరరావు,
కలెక్టర్ ఇన్‌చార్జి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

తప్పక చదవండి

Rc No. S4/62/86

భూసేకరణల చట్టంలోని సెక్షన్ 6 ముసాయిదా డిక్లరేషన్

భూసేకరణల చట్టము సెక్షను 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విధంగా తెలియజేస్తున్న దిగువ చెప్పబడిన 2-00 ఎకరములు సర్కారు బంజరు గల భూమి ప్రజోపయోగ కార్యాలకు అనగా చిలమత్తూరు మండలం మరూర అదెప్పల్లి తాండాలోని మగాళీ కుటుంబీకులకు యిండ్లు కట్టుకొనుటకుగాను ఇండ్ల స్థలములు కేటాయించుట కొరకు భూములుగా వున్నవి మరియు అదేచట్టము సెక్షను 3,7ల క్రింద చిలమత్తూరు మండల రెవెన్యూ అధికారిగారిని నియామకం జరిగింది. ఆయన సదరు చట్టముక్రింద కలెక్టరుపక్షాన విధులను నిర్వహిస్తూ అదేచట్టము సెక్షను 17 లోని ఉప సెక్షను 1 క్రింద సదరు భూమి స్వాధీనపరచుట అధికారము చేపట్టవలసిన నదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చే ఆదేశితులైనారు మరియు చట్టములోని సెక్షను (9) 1 వ ప్రకారము ఈనోటీసు ప్రకటించబడిన 15 రోజుల తరువాత సదరు భూమిని స్వాధీనపరచుటకు వలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశిస్తున్నారు. సదరు భూమికి సంబంధించిన ప్లాను, మండల రెవెన్యూ అధికారి, చిలమత్తూరు వారి కార్యాలయములో వున్నది. అపీలు పేరలో ఎప్పుడైనా పరే తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : అనంతపురం గ్రామము : చిలమత్తూరు మరూర అదెప్పల్లితాండా మండలం : చిలమత్తూరు

భూసేకరణ	పట్టా నెం. శుద్ధదాడుని పట్టాదారుని పేరు	సేకరించవలసిన స్థలము కుమారుగా	పాగుభూమి లేక బంజరు
పల్లపు భూమి లేక మెట్ట భూమి ఇనాము లేక పోరాంబోకు సీరియల్ నెం. లేక వయోమాన్ నెం.			

సర్కారు బంజరు సర్వేనెం. 968-1బి			
	1) శ్రీమతి కె. నారెమ్మ లేట్ రామారావు భార్య	1-00	
	2) శ్రీ కె. గంగిరెడ్డి తండ్రి కోటమీద ఆదిరెడ్డి		
	2) శ్రీ సంజయ్య తండ్రి చిన్నాదెన్న	1-00	
	3) శ్రీ లక్ష్మయ్య తండ్రి చిన్నాదెన్న		
	4) శ్రీ బయవ్వరెడ్డి తండ్రి చిన్నాదెన్న		
		2-00	

(సం) వి. దయాకరరావు,
కలెక్టర్ ఇన్‌చార్జి

రాష్ట్రంలోని ముస్లిం సోదరీ సోదరులందరికీ

రంజాన్

పర్వదిన సందర్భంగా

శుభాకాంక్షలు

రంజాన్ పర్వదిన సందర్భంగా
అల్పసంఖ్యాక వర్గాల వారికి,
పేద ప్రజానీకానికి

ప్రభుత్వ ప్రత్యేక కానుక

రంజాన్ పండుగ అందరికీ సుఖం కలుగచేయగలగాలనీ,
నూతన స్ఫూర్తిని, దీప్తిని, ఆనందాన్ని కలిగించాలని కోరుతూ
సామాన్య మానవునికి నిత్యావసర వస్తువుగా పరిగణింపబడుతున్న
చౌకధర వస్త్రాల ప్రత్యేక పంపిణీ
సగం ధరకే లభిస్తున్న వస్త్రాల ధరలు -
చీర : రూ 16 * ధోవతి : రూ 9
ఈనెల 5వ తేదీనుండి 30వ తేదీవరకు
పేదప్రజానీకానికి ఈ ప్రత్యేక సౌకర్యం!

ఈ అవకాశాన్ని వెంటనే ఉపయోగించుకోండి!

అల్పసంఖ్యాకవర్గాల అభ్యున్నతి, పేదల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

తెలుగు సమాచారం

ఆంధ్రప్రదేశ్ సమాచారం

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

బర్కాలా మంత్రివర్గ విస్తరణ రంగం: ఆటుపోటులు-2

ఆంధ్రపత్రిక సౌజన్యంతో

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938_1972.

ఓరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ జయనామ సం. వైశాఖ మాస ఐ. ద్వాదశి : బుధవారం

1986వ సం. జూన్ 4 : బుధవారం ఐ. ద్వాదశి : వ 12-03. శ్వాని : వ. 11-19. వర్జ్యం : ఉ. 6-52 మొదలు 8-39 వరకు. దుర్ముహూర్తం : రా. 10.06 మొదలు 11-54 వరకు.

1986 వ సం. జూన్ 5 : గురువారం ఐ. త్రయోదశి : వ 2-28. భరణి : వ. 2-18 వ్యాం : రా. 3-50 మొదలు

శ్రీ జయనామ సం. వైశాఖ మాస ఐ ద్వాదశి 4-6-1986 బుధవారం

గూర్ఖా ఉద్యమం

పంజాబులో ఏర్పడిన సంక్షోభానికి సంబంధించిన వార్తలు కనిపించినంతగా పశ్చిమ బెంగాలు ఉత్తరప్రాంతంలో మొదలయిన గూర్ఖా ఉద్యమం వార్తలు పత్రికలలో కనపడటం లేదు కాని ఈ ఉద్యమాన్ని తక్కువ అంచనా వెయ్యరాదని రాజకీయ వ్యాఖ్యాతలు హెచ్చరిస్తున్నారు. 1907లోనే డార్జిలింగ్ ప్రాంతపు గిరిజన నాయకులు బ్రిటిష్ ప్రభుత్వానికి ఒక మహజరు పెట్టుకున్నారు. సిలిగురి, కుర్సియాంగ్, కాలింపాంగ్, డార్జిలింగ్ ఉప విభాగాలని (ఇవన్నీ డార్జిలింగ్ జిల్లాలోని భాగాలే) వేరే పరిపాలనావిభాగం చెయ్యాలని వారు కోరారు. అక్కడ ఉండే అల్పసంఖ్యాకులకి తగిన రక్షణ కల్పించటం కోసం ఈ ఏర్పాటు అవసరం అని వారు అన్నారు. అ ఖిల భారత గూర్ఖాలీగ్ (అ.భా.గు.లీ) ఈ కోరికని చాలా కాలంగానే బలపరిస్తోంది భారత రాజ్యాంగానికి బద్ధులయి ఉంటూ వేరే ఉంటామనటంలో తప్పు ఏమిటని వారు అడుగుతున్నారు. అ భా.గు.లీ. వైఖరి మొత్తం మీద నిదానంగానేఉంటే ఇటీవలి కాలంలో గూర్ఖా జాతీయ విముక్తి సంఘటన ఒకటి కొంచెం తీవ్రంగా వాదించే ధోరణిలో పెరుగుతూ వస్తోంది.

1946 దాకా ఉత్తర్‌ఖండ్‌ని కోరిన గూర్ఖా నాయకులు ఆ సంవత్సరంలో గూర్ఖాస్తాన్ కావాలన్నారు. 1947 తరువాత డార్జిలింగ్‌ని అస్సామ్‌కి మార్చేప్రయత్నాలు కొన్ని జరిగాయి. గూర్ఖాలీగ్‌కి వామపక్షాల మద్దతుఉండేది 1969 ఐక్యసంఘటన ప్రభుత్వంలో ఈ రాజకీయపక్షం పాల్గొన్నది. అయినాపరే వేర్పాటు కోరికలు పోలేదు. 1980లో కూడా అ.భా.గూ.లీ. వారు వేరే రాష్ట్రం కావాలంటూ ఒక తీర్మానం చేశారు. బంగ్లాదేశీలూ, బీహారీలూ తమ ప్రాంతంలోకి పెద్దఎత్తున వలసవచ్చి అక్కడి జనాభా తీరులనే మార్చివేస్తున్నారని వారు కొంత కాలంగా ఫిర్యాదు చేస్తున్నారు. గూర్ఖా నాయకులు నేపాలీ భాషకి తగిన ప్రోత్సాహం, గుర్తింపు కావాలని కూడా కోరుతున్నారు. అస్సామికి వలస వెళ్ళిన వేలమంది నేపాలీలు తిరిగి ఇక్కడికి రావలసి వచ్చింది. వీరిలో కొందరు నేపాల్ దేశానికి వెళ్ళిపోయారు. ఏది ఏమయినప్పటికీ భారతదేశం యొక్క ఈశాన్యం సరిహద్దు సమస్యలని అ.భా.గూ.లీ., గు.జా.లి.సం. వారి ఉద్యమాలు మరింత క్లిష్టం చేస్తున్నాయని అంగీకరించాలి. అధికారంలో ఉన్నవారు సకాలంలో తగిన చర్యలు తీసుకోక తప్పదు.

కొత్త యత్నం

తెలుగు గంగ ప్రాజెక్టు పై చెలరేగిన వివాదం పరిష్కారానికి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ శంకరానంద్ ఢిల్లీలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రులసమావేశానికి తాము వెళ్లటం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఇంతకు మునుపే ఖండితంగా చెప్పారు. అయితే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కె ఇ కృష్ణమూర్తిని ఆ సమావేశానికి పంపుతామని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి స్వయంగా పిలిస్తే ప్రధాన మంత్రి పదవి పట్ల అమర్యాద చూపరాదు కాబట్టి తాము ఆ సమావేశానికి హాజరయ్యేవిషయం అప్పుడు పరిశీలించగలమని శ్రీ రామారావు అన్నారు.

మద్రాసు నగర వాసులకు త్రాగడానికి నీరు సరఫరా చేసేందుకు తరచు అనావృష్టివల్ల దుర్భిక్షంతోబాధపడే రాయలసీమ, నెల్లూరు జిల్లాలలో సుమారు 2 34 లక్షల హెక్టార్లభూమికి సేద్యపు నీటి వసుపాయాలు కల్పించేందుకుఉద్దేశించిన తెలుగు గంగ ప్రాజెక్టు నత్తనడక నడుస్తూండటం విచారకరం. తమిళనాడు ప్రభుత్వం వప్పందం ప్రకారం ఇవ్వవలసిన డబ్బు ఇవ్వకపోవటంవల్ల ఈప్రాజెక్టుపనులుజరుగవలసినంతచురుకుగా జరగటం లేదన్నది యదార్థం. దీనికి తోడు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల పేచీల మూలంగా తెలుగు గంగ ప్రాజెక్టు రాజకీయాల సాలిగూడులో చిక్కుకుపడి కేంద్రంఆమోదం పొందలేకపోతోంది

తెలుగుగంగ ప్రాజెక్టును బచవత్ ట్రిబ్యూనల్ అవార్డుకి లోబడే నిర్మిస్తున్నామనీ, ఇతర రాష్ట్రాలు దీనికి అక్షేపణ తెలిపే వీలులేదనీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రామారావు చేస్తున్న వాదం పటిష్టమైనదనటంలో సందేహంలేదు అయితే అసత్యాన్ని అయినా ఒకటికి పదిసార్లు చెప్పి పహేతుకంగా ఉన్నదన్న భ్రాంతి కలిగించవచ్చు కాబట్టి, న్యాయమైన వాదాన్ని అవకాశం వచ్చినప్పుడెల్లా వివరించక తప్పదు. అట్లా వివరించకపోతే అది బలహీనతకు చిహ్నంగా కొందరికైనా అనిపించవచ్చు. ముఖ్యమంత్రుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వాదాన్ని నీటిపారుదల శాఖ మంత్రి సమర్థవంతంగానే వివరించవచ్చుగాని, ముఖ్యమంత్రి స్వయంగా హాజరై తేవచ్చే నిండుతనంరాదు. శ్రీ రామారావు పట్టుదలకు పోకుండా, ముఖ్యమంత్రుల సమావేశానికి వెళ్ళి వివాదం సత్వర పరిష్కారానికి కృషి చెయ్యాలని పలువురు రాష్ట్రనాయకులు ఇప్పటికే విజ్ఞప్తి చేశారు. చొరవ తీసుకుని సమావేశాన్ని ఏర్పాటు చేసిన కేంద్రం అంతటితో చేతులు దులుపుకొనక తన పలుకుబడిని ఉపయోగించి పరిష్కారం సాధించాలి.

క్రమంగా దిగజారుతూ వస్తున్నాయి. తుఫాను, ఉప్పెన అతివృష్టివంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల గ్రామప్రాంతాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటికితోడు, పండిన ప్రాంతాలలోకూడా తెల్లదోమ, రెల్లు తెగులు, పేనుబంకవంటి వాటివల్ల పంట దెబ్బతింటున్నది. దిగుబడి తగ్గుతూన్నది. దానితో వ్యవసాయానికి, గ్రామీణప్రాంతానికి అందే ఆదాయం తగ్గుతూన్నది. దీనితో పల్లె ప్రాంతాలలో పేదరికం, పెమ్మ పెడగుతూన్నది. వ్యవసాయంవల్ల వచ్చే ఆదాయాన్ని కనీసం 60 శాతం పెంచనిదే, గ్రామీణ పేదరికాన్ని పూర్తిగా తొలగించడం మాట దేవుడెరుగు, తగ్గించడం కూడా సాధ్యంకాదు. అయితే పెరిగిన ప్రగతి, అందుకొన్న అభ్యుదయం కేవలం పెద్దరైతులకే పరిమితమైనందువల్ల కూడా, ప్రయోజనంలేదు. ఈ ఫలితం కిందివారికి కూడా అందాలి.

అసలు ఏ దేశంలోనూ, ఏ సమాజంలోనూ కూడా యింటి జనాభాని వ్యవసాయ రంగం, భరించలేదు. 1970_71 నుండి 1977-78 మధ్య రాష్ట్రంలోని వస్తూత్పత్తి రంగం వార్షికాభివృద్ధి 7 శాతంగా వున్నది. 1970-71 ధరల ప్రాతిపదికగా చూస్తే, 1983-84 లో అంతమయిన మూడేండ్లలో గమనిస్తే వస్తూత్పత్తి రంగాల ఆదాయం 22 శాతం పెరిగాయి. అయితే పెట్టిన పారిశ్రామిక ప్రగతి ఒక్కటే, పల్లెల్లోని పేదరికాన్ని తూచుమాత్రమే లేదు. మూడిక తొంభై మంది జనానికి పని చూపవలసింది. భూమిపై వంతల పరిస్థితి కాస్త సంతృప్తికరంగానే వున్నదనుకొన్న 1981-82లోకూడా వ్యవసాయ రంగంలో తలసరి ఆదాయం 1973-74 నాటికన్నా, పెరిగింది లేదు, మన రాష్ట్రంలో కుటీర పరిశ్రమలలో పనిచేసే కార్మికుల శాతం కేవలం ఐదు మాత్రమే. నిత్యం ఎదుపు-కాటకాలకు గురయ్యే రాయలసీమ వంటి ప్రాంతాలలో, కుటీర పరిశ్రమలు పెంపొందితే, కొంత వరకూ తీరట కలుగుతుంది. కానీ వ్యవసాయాదాయం పెరగనిదే వీటికవసరమైన మూలధనం, పెట్టుబడి కూడా అందదం, అంతటి మాత్రమే. క్రీ. శ. 1991 నాటికి గ్రామీణ జనాభా 471లక్షలు కాగలదని అంచనా. అది క్రీ. శ. 2000 నాటికల్లా 534 లక్షలు కాగలదనడంలో సందేహం లేదు, వీరిలో 72 లక్షల మంది జనానికి, అదనంగా వ్యవసాయ రంగం పని చూపగలిగేట్లు చూడు కొనడం అవసరం, విత్తనం వడి నేల విస్తీర్ణం అటు, కాటికీ తగ్గుతూన్నది. 1972-73లో 1.29.29455 హెక్టార్లుండగా, వ దేండ్ల కాలంలో అది 125.94 609 హెక్టార్లకు తిగజారింది. రాష్ట్రంలోని మొత్తం నేలలో, ఇదేకాలంలో సాగులోనున్న నేల శాతం 47.62 నుండి 46.58కి తగ్గి పోయింది. అంతేగాక, ఈ ఆధునిక యుగంలో కూడా ఏటా దాదాపు కోటిఎకరాల పొలంలో నాటుపడకుండా పోతున్నది రాష్ట్రంలో 65 శాతం పొలాలకు. నీటి వసతులే లేవు. వీటికివడుణదేవుడేదిక్కు. ఇక అయకట్టు అభివృద్ధిని గూర్చి ఎంత తక్కువ చెప్పకొంటే అంత మంచిది. నాగార్జునసాగర్, శ్రీరామసాగర్ పథకాలు 60 శాతం కూడా అనుకున్న లక్ష్యాల నందుకొన లేక పోతున్నాయి. దురదృష్టం ఏమిటంటే 65శాతం మెట్ట పైర్లతోనున్న మన రాష్ట్రంలో, వాటి అభివృద్ధికి శ్రద్ధ తీసుకొనక పోవడం, ఇక్రిశాట్, భారత వ్యవసాయపరిశోధన సంస్థ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖవంటి వాటి కార్యకలాపాలలో అసు సందానమే లేదు వాడు సాధించిన ఫలితాలను, పొలాలకందించి తద్వారా లబ్ది పొందాలనే ప్రయత్నమే లేదు.

చిన్న రైతుల అభివృద్ధి సంస్థ, సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాలు-భూమిలేని పేదల ఉద్ధరణ బుద్ధేశింపబడ్డ ప్రణాళికలు, అందుకోసం చేసే ఆలోచనలు, చేసే పథకాలు, ఎటికొకటి, కాటికొకటి లాగుతున్నాయి. నీటి వనరులలోనున్న అనిశ్చయ పరిస్థితిని కొంత వరకైనా తొలగించడానికి, భూగర్భ జలాలను వెలికి తీసే భారీప్రయత్నాలు చేపట్టబడలేదు. అంతేగాక రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలం కావాలి. రైతాంగం కొనుక్కునే ధరలకు-అమ్ముకునే ధరలకు మధ్య పొంతన వుండాలి.

అసలు ఏ దేశం ముందుకు పోవాలన్నా, ముందుగా వ్యవసాయరంగం అభివృద్ధి చెందాలి. ఆ రంగంలో మిగులు లేలాలి, ఆ వచ్చిన మిగులు పారిశ్రామిక రంగంపై పెట్టబడిగా ప్రవహించాలి. అంతేగాక పారిశ్రామిక రంగం నుండి వచ్చిన ఉత్పత్తులు, అమ్ముడుగావాలన్నా వ్యవసాయరంగం అభ్యుదయాన్ని అందుకోవాలి. దేశంలో మూడొంతులజనం ప్రతికేది వ్యవసాయంలో. వారికొనుగోలు శక్తి పెరగనిదే, పారిశ్రామిక వస్తువులగిరాకీ పెరగదు. ఈ ఆర్థిక పరమైనసూత్రాన్ని గ్రహించక పోవడమే,మన ప్రణాళికలుపూర్తి వలిలాన్ని ఇవ్వక పోవడానికి కారణం, ఒక్క ప్రథమ పంచవర్ష ప్రణాళికలో మాత్రమే, వ్యవసాయానికి కొంత పరిగణన లభించింది. ఆ తరువాత నడిచిన పంచవర్ష ప్రణాళికలన్నీ, వాస్తవ విరుద్ధంగా వయనించడమే నేటి అనర్థాలకు మూలం. ఏలినవారు ఈ సత్యాన్ని ఎంత తొందరగా గుర్తిస్తే అంత మంచిది.

(అయిపోయింది)

డా॥ యలమంచిలి శివాజీ.

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

ఆర్యా, నేను కాపు కులస్తుడను. అర్థికంగా వెనుకబడినవాడను. నాకు ఇద్దరు మగపిల్లలు. వారిద్దరూ అంగవికలురే. వారి వయస్సు 21.18 సంవత్సరాలు. వారిని యిప్పటి వరకు పోషించుట నా శక్తికి మించిన పని అయినది. వీరేగాక నాకు ఇద్దరు ఆడ పిల్లలు కలరు. వారికి ఇంకనూ వివాహములు జరిపించాలి, కానీ, నా భార్యకు, నాకును మా మగ పిల్లల పోషణ, అంనే పరిపోతోంది. మేము లేకున్న క్షణం గడువదు. భగవంతుడు మాకీ విధమైన శిక్ష విధించినాడు. ఎవ్వో పర్యాయములు మొర పెట్టగా ప్రభుత్వం వాడు మా అర్జీయాలలో ఒకనికి నెలకి రు. 30ల పాలున 6 నెలలు 1985 వ సంవత్సరంలో యిచ్చినారు. నాకు ప్రభుత్వంవాడు 1969వ సంవత్సరములో పట్టాయిచ్చిన రెండున్నర ఎకరాలు మినహా మరే విధమైన ఆస్తిపాస్తులు లేవు. నేను అర్థికంగా వారిని పోషించలేని స్థితిలో ఉన్నాను, గాన నాకు వారిని పోషించు నిమిత్తము కోళ్ళ ఫారమునకు వలయు అర్థిక సహాయం అందచేసిన ఎడల మేము యింటి వద్దనే యుండి, నా బిడ్డలను చూచుకొనుచూ బ్రతుక వీలు కలుగుతుంది. కోళ్ళ ఫారములు గాక మరే విధమైన వ్యాపారము చేసుకొని నన్ను మా బిడ్డలు మాకు దక్కరు. అవని గడ్డలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎ.డి బి)వారునాకు ఋణమునుమంజూరు చేయుటకు అంగీకరించిరి. కానీ బ్యాంకు వారు ప్రభుత్వం నుంచి మార్జిన్‌మనీ, సబ్సిడీ వస్తేగానీ తాము ఋణం ఇవ్వలేమన్నారు. అందువల్ల వాయందు దయ ఉంచి కోళ్ళ ఫారమునకు కావలసిన ఋణం పొందుటకు కావలసిన మార్జిన్ మనీ, సబ్సిడీ విడుదల చేయవలసిందిగా తమను ప్రార్థిస్తున్నాను.

చిట్టిప్రోలు శ్రీరామమూర్తి, లింగారెడ్డి పాలెం కోడూరు మండలం.

కదిరి వీధిలో చీకటి బ్రతుకులు

ఆర్యా, కదిరి పట్టణం పశానంపేట లోని పత్తార్‌సాబ్ వీధిలో దీపాలు లేక వదేళ్ళు అయింది. ఓట్లు కోసం ఎంతో మంది కొచ్చిపోర్లు వచ్చారు. వీధి దీపాలు వేయిస్తామని ఉత్తుత్తి మాటలు చెప్పి ఓట్లువేయించుకొని వారిదారినవారు వెళ్ళిపోయారు. రాజులు మారినా రాజ్యాలు మారినా మా బ్రతుకులు మారలేదు. చీకటిలో గడపాల్సి వస్తుంది

మునిసిపాలిటీ వారికి ఎన్ని అర్జీలు పెట్టుకున్నా ఎన్నిసార్లు మా మొర పని పించుకొన్నా అధికారులు పట్టించుకోవడంలేదు. రాత్రి ఏడు గంటలు దాటాకబయటికిరావడానికిభయమేస్తోంది.

యం భాదర్‌వలి చర్మాలవ్యాపారం, శ్రీ కె. పబ్బీర్. సత్తార్‌సాబ్ వీధి, మోకానం పేట, కదిరి-515591

అభినందనలు

ఆర్యా, ఇంగ్లాండులోని "ఓవల్"లో జరిగిన మొదటి ఒక రోజు అంతర్జాతీయ మ్యాచ్‌లో మనవిజయంసాధించిన భారత జట్టుకినాఅభిమానపూర్వకనాలు. ఈమ్యాచ్ విజయానికి బంగాలుదాటవేసిన "హైదరాబాదు యువకిశోరం" అజారుద్దీన్‌కు, భారతజట్టు మూల స్థంభమైన మదీల్ మనోహర్ గవాస్కర్‌కు నా ప్రత్యేక అభినందనలు. షార్జాలో జరిగిన ఆస్ట్రేలేషియాకప్ ఫైనల్స్‌లో అబరి బంతిని వుల్‌టాప్ వేసి పాక్ విజయానికి దోహదం చేసి విమర్శలకు గురైన చేతన్ శర్మ ఈ మ్యాచ్‌లో అత్యద్భుతంగా బౌలింగ్ చేసి తన సామర్థ్యం నిరూపించుకోవటం ఎంతైనా సంతోషించదగిన విషయం. జట్టులోని వారందరినీ ఒకే త్రాటి మీద నడిపించి ఈ మన విజయాన్నందించిన "భారత విజయ రథసారథి" కపిల్ కూడా అభినందనీయుడే.

ఈ విజయంతో మన జట్టు అత్మవిశ్వాసాన్ని పొంది భారతదేశపు కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేస్తారని ఆశిస్తున్నాను.

బి. వి. రామకృష్ణ, మొదటి ఏడాది పాలిటెక్నిక్, రెడ్డిపాలిటెక్నిక్.ఏలూరు.

రోడ్ల దుస్థితి

ఆర్యా. వేకనూరు గ్రామమునుండి వక్కపట్లవారి గ్రామమువరకు గల మెయిన్‌రోడ్ పై, బస్సులు, లారీలు మోటార్ వాహనములపై ప్రయాణించే ప్రయాణీకులు ప్రాణాలను అరచేతులలో పెట్టుకొనుచున్నారు. ఈ రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు, చిందరవందరగా రాళ్ళు మున్నగునవి కలవు, నడిచి వెళ్ళేవారు సహితం భయపడుతున్నారు. దాదాపుగా రెండు మాసముల క్రితమే ఈ రోడ్డుకి మెటల్, గ్రావెల్ పోసివున్నారు. కాని వానిని రోడ్డుపై మాత్రము పరచలేదు. దీనికి ప్రభుత్వముపారి లోపమో? లేక కాంట్రాక్టర్ల లోపమో?

నాగాయలంక చుట్టుప్రక్కలగ్రామాల నుండి తాలూకాకేంద్రం అయినటువంటి అవనిగడ్డకు, ఉద్యోగరీత్యా, వ్యాపారరీత్యా, తదితరములకు ఎంతోమంది ప్రజలు ప్రతిరోజూ అవనిగడ్డకు పోవలసి వున్నది. వారిని ఇబ్బందిముగా అనేకములయిన ఇబ్బందులకు గురిచేయుట సబబు కాదు!

అల్లవర్తి గౌరిశంకర్, టి. కొత్తపాలెం, పిన్ : 521120.

కోరిక

ఆర్యా. మండలానికి ఒక వివిధోద్దేశ సహకార సంఘం కాదు. మహిళలకు మరుగు దొడ్లు ముఖ్యం. డబ్బు లేదంటూనే అనేక మయిన వధకములు వార్తా పత్రికలలో ప్రకటనల ద్వారా తెలియ చేస్తున్న ప్రభుత్వం, ముఖ్యంగా ముందుగా చేయవలసిన పని ఏమంటే మొత్తం రాష్ట్రంలో వున్న జాటి అకుల యిళ్ళను పూర్తిగా తొలగించి పక్కా గృహాలు నిర్మించి జాటి అకుల యిండ్ల వారికి ఇవ్వాలి. ఉదాహరణకు ఒక మండలంలోని ఒక గ్రామం తీసుకుని విడుపేదలు నివసించే ప్రాంతంగల అన్ని జాటి అకుల యిండ్లనూ తొలగించి వారికి అదేస్థలంలో పక్కా గృహములు కావి.తవంటుచుగాని నిర్మించి ఒక్కొక్క కుటుంబమునకు రెండు గదులు చొప్పున కట్టించి ఇవ్వాలి. నామకః విద్యుత్ దీపము వసూలు చెయ్యాలి. ఈ పద్ధతి ప్రకారం తమిళనాడులో మొట్టమొదట డి.యం కె. ముఖ్యమంత్రి కీ. శే. అన్నాదురై చాలా వరకు జాటి అకుల యిండ్లు లేకుండా చేసారు. బహుశా ఈ విషయం మన ముఖ్యమంత్రిగార్కి తెలియకపోయి నన్నూ మనం దాదపడకుండా ఇటువంటి విషయములు కూలం కషంగా పరిశీలించి వెంటనే కొంతమంది అధికారులను గాని అనధికారులను గాని ఇతర రాష్ట్రములకు పంపి శాశ్వత అగ్నిప్రమాద నివారణకు అవసరమైన చర్యలు యుద్ధ ప్రాతిపదికగా గైకొనవలసిందిగా కోరుచున్నాను.

మల్లాది వేంకట శ్రీరామ శాస్త్రి, ధవళేశ్వరం, 533 125

ఆలయాలపై విద్యుత్ దీపాలంకరణలు

ఆర్యా! నేడు దేవాలయాలపైనకూడా విద్యుత్ దీపాలలో అలంకరించటం ఒక వేడుకైనది. దేవాలయాల లోపలభాగం లోనూ ఎప్పుడూ వెలుగుతూ వుండటానికి "ఓం" అన్న బల్బులను వాడుతున్నారు. విశ్వానికంతా వెలుగునిచ్చే ఆ మహాత్ముని మంటపాలలో "తైలం"తో వెలుగు నిచ్చే దీపపు స్థంభాలనే వుపయోగించాలి. దైవాన్ని ఆరాధించటానికే, అలయాలకు భక్తులు వస్తారు. అంతేగాని కృత్రిమమైన వేడుకలు, అలంకారాలు చూచి, ఎవ్వరూ రారు. పవిత్రమైన దేవాలయ ప్రాంగణమంతా మరింత పవిత్రంగా వుండేటట్లు చూడాలిగాని, బాహ్యమైన ఏహ్యమైన కరంటుదీపాల అలంకరణలకు ఆస్కారం కలిగించరాదు. అదేవిధంగా, దేవుని తిరునాళ్ళ పేరిట జరిగే వుత్సవాలకు, విద్యుత్ దీపాలతో అలంకరించే పెద్ద పెద్ద ప్రతిభలు, జాటిముందు రికార్డు డాన్సులు ఇవ్వన్నీ, మనకున్న ఆధ్యాత్మిక చింతను అడుగంటేటట్లుచేస్తున్నవి. అలయ విస్తరణాదికాదుకుండుగాని, ఎగ్జిక్యూటివ్ అధికారులుగాని, దేవాలయాల విద్యుత్‌దీప అలంకరణలు లేకుండా, దేవాలయాల ప్రాంగణంలో రికార్డు డాన్సులు ప్రదర్శించకుండా అరికట్టాలి. అలయాల అవరణలు విరాడంబరింగా వుండి, విశ్వాసతత్వాన్ని బోధించేవిగా వుండాలి. అంతేగాని కమ్మలు మిడుమిట్లు గొలిపే విద్యుత్‌దీపాల తోరణాలతో ఆ అవరణలు అలవాలంకారాదు. అందుకు ప్రతివొక్కరూ శక్తిభావంవైపు మొగ్గు చూపాలి.

-వెలివలసాంబశివరావు, రత్నవిలయం, ఎ.టి.అగ్రహారం, గుంటూరు-4.

గాలి!

"గాలి" అంటే
ఏమనుకుంటున్నావ్?
కొమ్మ కొమ్మలోని
ఆకు ఆకు
కలిసి కదిలితే
గాలి!

పూలను దువ్వితే
"గాలి" పరిమళం!
నేలను దున్నితే
"గాలి"
ధూళి!

-వి. పి. చందన్‌రావు

ఉత్తరకాండ

-యమిశిల పద్మనాభప్రసాదు

16వ సర్గ

తతో మహీతలే రామః పర్యక్రామత రావణః
క్షత్రియాన్ మహావీర్యాన్ బాధమాన ఇతస్తతః 46

తరువాత పుడమిపై నలుదెసలా పరిక్రమించి బలిష్ఠులై క్షత్రియులను ఎక్కడెక్కడ ఉన్నవారిని బాధించనారంభించాడు.

కేచిత్తేజస్వినః శూరాః క్షత్రియా యుద్ధ దుర్మదాః
తచ్ఛాసన పరా స్తూర్ణం వినేశుః స్వపరిచ్ఛదాః 47

కొందరు రాజులు శూరులుగా యుద్ధకాంక్షతో ఉద్రేకించే స్వభావం కలవారు రావణుని ఆజ్ఞకులోబడక వాని పరాక్రమాగ్నికి పతంగులుగా సమిధలైపోయారు.

అపరే దుర్జయం రక్షోశాసనంతః ప్రాప్త సమ్భ్రమాః
జీవితాస్సు ఇత్య భ్రామత రాక్షసం బల దర్పితమ్ 48

కొందరు బుద్ధిమంతులు వాని అజేయత్వం పెద్దల వల్ల తెలుసుకుని ఎదిరించక "జీవితాస్వ" అని జోహార్లు అర్పించారా బలిష్ఠ రాక్షసుడికి.

ఇది 16-వర్గ

(సశేషం)

ప్రణయ సౌధం

డెయిలీ సీరియల్

మాడుగుల కృష్ణకుమారి

(గత సంచిక తరువాయి)

5 జీవితంలో ఒకసారి పీ మాట విన్నందుకే, నేనిలోకా ఇలా అందరిముందు విలవిడవల్సిన పరిస్థితి వచ్చింది. నాకేవ్వడు ఏంచెప్పడు. అయితాంలో లిజిలో ఆవేశంగా అంది.

సత్యను గురించి బాగా తెల్సుకున్న ఆమె కుటుంబసభ్యులు తమ శాయశక్తులా ప్రయత్నించి లాభం లేదనుకుని మిన్నకుండిపోయారు.

సత్యకు చెప్పి లాభం లేదనుకున్న రామకృష్ణ బయటకు వెళ్ళాడు.

ఎదం చేతిని కళ్ళకు అనించుకున్న సత్య తుజంమీద స్పర్శకు కళ్ళు చూసింది.

ఎదురుగా కూతురు కాంతి.

విషయం అర్థం అయిన సత్యకు కోపంతోపాటు కన్నీళ్ళు కూడా వచ్చాయి.

ఏమే! నువ్వు కూడా ఎదన్నా చెప్పాల్సింది మిగిలిపోయిందా చెప్పు. బుద్ధులు నేర్పవలసిన తల్లికి ఎదుట తన్నకూతురే బుద్ధి చెప్పటం అనే దురదృష్టం ఏ తల్లికి రాకూడదు. కానీ, నువ్వు చెప్పలోయేముందు నా మాటవిని అప్పుడు చెప్పు.

"గుడ్డు తెలియని వయస్సులో వదిలివెళ్ళి ఇన్నిసంవత్సరాల తరువాత డాడీకి అని వచ్చిన ఆ మనిషి కావాలా? ఇన్నాళ్ల గుండెల్లో పెట్టుకుని చూసిన ఈ అమ్మ కావాలో తేల్చుకుని మరీ చెప్పు?"

అమాయకంగా చూసింది కాంతి.

పుట్టి బుద్ధెరిగిన నాటినుంచి తనకు తెల్సింది అమ్మతత్వం. నాన్నెవరో తెలియనే తెలియదు. తనంటే అమ్మకి ఎంతోగారం, ఇష్టం.

అమ్మదగ్గర తనకు ఎంతో దనువు వున్నా నాన్నను గురించి అడిగే ధైర్యం మాత్రం తనకు లేదు.

ఒకసారి అమ్మమ్మ ఏదో చెప్పబోతోంది. అంతే అమ్మ వింది. పొరపాటున కూడా అమ్మమ్మని తన దగ్గరా ప్రవక్తి తేలియ్యదు.

తనకంటు తెల్సిన విషయం ఒకటే. డాడీ పారెన్‌లో వున్నారని.

మరిప్పుడు అర్థంటుగా వచ్చిన రామకృష్ణ కాతయ్య మీ నాన్న వచ్చాడు. నీకు నాన్న కావాలి అని మీ అమ్మకు గట్టిగా చెప్పు అని ధైర్యం చెప్పి తీసుకు వచ్చాడు.

కానీ అమ్మ ముఖం చూస్తుంటే తనకా మాట అనబుద్ధి కావటంలేదు.

ఒక్కనిముషం పాటు తండ్రిచేసే పరికించి చూసినా, కాంతి తల్లిదగ్గరకు జరిగింది.

"నువ్వు ఒక్కదానివయినా నన్ను అర్థం చేసుకున్నావమ్మా. నాక్కావలసింది అదే. కన్నీటితో కూతురి నుదుట చుంబించింది సత్య.

ఒక్కసారి చుట్టూరా చూసింది సత్య.

ఆ చూపును అర్థంచేసుకున్న వాళ్ళందరు బయటకు వెళ్లారు. మౌనిస్తింది.

చూడండి మౌనిగారు! పేదపెట్టి పిలుస్తున్నందుకు మరోలా అనుకోవద్దు. నా విర్ణయాన్ని మీరు హర్షించరు. అసహ్యంకుంటారు. మూడు సంవత్సరాలు ఏ సంబంధంలేని భార్యాభర్తలకు విడాకులు అనేవి ఏ కోర్టుఇవ్వనాళ్కర్లేదు. అమ్మ వింధవలసిన వయస్సును పోగొట్టుకుని కష్టాలా మిగిలున్నాను. శేషజీవితాన్ని ప్రశాంతంగా గడపాలన్నదే నా కోరిక. మొండిది, అహంకారి, పొగరుబోతు, నన్నేమనుకున్నా నాకేం బాధలేదు, జీవితంలో పోగొట్టుకున్న దాన్ని తిరిగి పొందాలనుకున్న అభిప్రాయం నాకెప్పుడు లేదు.

"సత్యా దయచేసి నాకేం చెప్పకు. వినే తీరిక నాకింకలేదు."

"సంఘంలో నాకంటూ ఒక స్టేటస్ వుంది, నిల్లుర్తి [illegible] పోయినా నాకు కొంచెం గౌరవం వుంది. [illegible] ముఖ్యమంత్రి గూడా మరి కొద్దిగంటల్లో జరగబోయే [illegible]

మిగిలిన మాటను పూర్తిచేయలేక గదిలోంచి రూమ్‌కు వెళ్ళి తలుపులు మూసుకుంది.

ఎంతో ఆశాంతప్పుడు తప్ప తల్లలా చేయదు. భయంగా వుంది కాంతికి.

మౌళి వెంట కారులోకా వెళ్ళిన రామకృష్ణ అయాం సారీ! నీకు దాన్ని కర్గిం దామరా మౌళి. కనీసం కాంతి పెళ్ళితో అయినా మీకలియిక స్థిరపడుతుందని ఆశపడ్డాను, ఆ ఆశ అడియాసగానే మిగిలింది."

వెచ్చని కన్నీటి బొట్లు మౌళి చేతిని తాకాయి.

(ఇంకా వుంది)

దినఫలం

4-6-1986 బుధవారం శక సం 1908 జ్యేష్ఠం-14

మేషం — నలుగు విధాలా అనుకూలం. ఇటీవల పోగొట్టుకున్న వస్తువులు సేకరించుకో గలుగుతారు. ఒకానొక విషయంలో వివరీత పరిస్థితి ఏర్పడుతుంది.

వృషభం — నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. ఆపాధ్యం అనుకొన్న వ్యవహారం దినాంతానికి సుసాధ్య మవుతుంది. గ్రహించాలి, వ్యవహార రీత్యా మేలైన దినం.

మిథునం — ఉద్దేశ పూర్వకంగా కాకపోయినా, ఎలాగో ఒక పొరపాటు చేసిన వారవుతారు కొంత యిబ్బందికి గురి కావలసి కూడా రావచ్చు. గ్రహించండి.

కర్కాటకం — ఎన్నాళ్ళ నుండియో, ఆశించే వాహనమో వస్తువులో సేకరించ బడుతాయి. చాల మంది ఆరోగ్యం కాపాడుకోవటం ఎంతైనా అవసరం.

సింహం — దూర బంధువులు యింటికి రాగలరు. సముఖమైన వ్యవహారాలను గూర్చిన చర్చలుంటాయి. విద్యా విషయంగా మీ అభీష్టం నెరవేరుతుంది. దినాంతానికి మేలుంటుంది.

కన్య — అవసరాలకు ద్రవ్యం అందుతుంది. ఆ మొత్తం ఏనాడో చేరవలసినది. అదీగాక మీరు అప్పుగా యిచ్చిన ద్రవ్యాన్నైనా రాబట్టుకోండి. వస్తువులు కొనుగోలు చేయుటకు అదనైనదినం

తుల — ఇంట జరుగవలసి యున్న శుభ వ్యవహారాలు వాయిదా పడుతాయి. ఒకానొక వ్యవహారం యిప్పట్లో కేలదని తెలిసి కొంటాడు.

వృశ్చికం — విద్యా వ్యాసంగంలో పురుత్సాహత కలుగుతుంది. ఆశించిన ద్రవ్యం అందకపోవచ్చు. అన్ని వ్యవహారాలకు "శనిదాస" తప్పనిసరి అవుతుంది. అధికంగా ధన వ్యయం.

ధనుస్సు — వృత్తి యందు పెంపు చేకూరుతుంది

ఇది నారీ ధృక్పథం

ఈ తరం స్త్రీ

ఈతరం స్త్రీ రూపం దిద్దుబడుతూ వస్తూనే వుంది. కానీ ఈ మార్పు ఎప్పుడు ఎలా జరుగుతుందో ఎవరికీ తెలియకుండా వుంది. కానీ ఈ మార్పు గురించి మనం అడ్డుకోవడం అడ్డుకోవడం కంగారపడవలసినంత అవసరం లేదనిపిస్తుంది. కలం. పుణ్యం కలిగిన ఒకరిద్దరి వంశోద్ధారకే స్వర్గం అని అందరూ అనుకుంటారు. స్త్రీత్వపు లక్షణాలని తరతరాలుగా వస్తున్నాయి. కాని వీటిని మనం అలవాటు ప్రకారం పూర్తిగా వర్తించేయడం వాస్తవాన్ని గుర్తించక పోవడమే అవుతుంది. వాటిలోని గోడలు క్రమేణా ప్రపంచంలోకి అడుగు పెడుతున్న స్త్రీలకి మగగుణాలు కాస్త మారక తప్పదు. చదువుకొని ఉద్యోగాలు చేస్తూ ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలబడగలమని నిరూపిస్తున్న స్త్రీలు- కొత్త మగుణాలకు వూనది వేగాలు. చక్కని అలంకరణ, చలాకీతనం, ఆకర్షణ వుండడం (అదే ఉన్నత స్థితిని కోరుకోవడం) ముందుకు సాగడం వంటి కొత్త మగుణాలని యీ తరపు స్త్రీలలో కోరుకోవడంలో తప్పులేదు. ఈ కొత్త అన్నవి తొలి రోజుల మంచీ ఎదుట చూస్తూన్న మగుణాలే యీతరం స్త్రీలలో వుండే పోవడం (ఏ మాత్రం మార్పు లేకుండా) అవహేళనం. తమాదుల స్త్రీలలో వచ్చిన మానవికమైన ఎదుగుదలకు చిహ్నాలు. తరం మారిన కొద్దీ స్త్రీలలో ఎదుట చూస్తున్న మగుణాలలో మార్పు ఆశ్చర్యంతర్గతంగా వుంది. మా అమ్మకి అమ్మ కాలి కాస్తులోనే మధ్య వయస్కురాలైంది మా అమ్మ పిల్ల పెద్దమనిషైతే- తమ మునిపిల్లాన్నయ్యాక అలంకరణ తగ్గించేసింది. కాని యీకాలపు స్త్రీలద్య పట్టుకున్నారాలు కావడానికి కొంచెం టైము పడుతోంది. పూర్వం మా వృద్ధ మామ్మలు అయిదు జాలితే స్త్రీలు కాస్త అలంకరణ వుండాలనీ అవసరమనుకో హేళనకు గురి అయ్యేవారు. కాని ఇప్పుడు అలా కాదు. ఎదిగిన పిల్లలున్న అమ్మమ్మ కాలోతున్నా తమ చేతట్టిన తృప్తితో. తమ తిరిగే సొసైటీలో ఎగిసట్టు స్త్రీలు అలంకరించుకోవడం తప్పు పట్టడంలేదు. పిల్లలతో పాటు దాలా ఉత్సాహంగా పిల్లలు పాల్గొనే మామూలు మనం అనుకుంటే చూడ కల్గుతున్నాం. ఈ రోజుల్లో వస్తున్న అలంకరణవస్తువుల ప్రకటనలు చూడండి ఈ రోజుల్లో ఎక్కడికక్కడ అక్కడ పుట్టుకొస్తున్న బ్యూటీపార్లర్స్ చూడండి - అన్ని ఎక్కువగా మధ్య తరగతి మధ్యవయస్కులను ఆకర్షించడానికి అవసరమైన పదడం కన్పిస్తుంది. వయస్సులో వచ్చే అందం వస్తగిల్లుతున్నకొద్దీ యితరత్రా అందానికి కోసం దం చేసే కార్యక్రమాలని చేపడుతున్నారు స్త్రీలు. మా అమ్మమ్మ కాలంలో అయితే వలలైకాదు

మనుష్యులాటగానే మన్నిస్తిగా చూడబడేది స్త్రీ. అందుకే ఒక్క ఏ చీరలు కట్టుకోవడం తగ్గించేసి "ఎదో వకటి కట్టుకోవడం" అలవాటు చేసుకుంది. కాని ఇప్పుడు అలాకాదు. తల్లీకూతుళ్ళు ఒక్కలాగా చీరలు కట్టుకునే రోజులు. ఆరోగ్యం విషయంలో, శరీరసౌష్టవం తద్రంగా చూసుకోడం విషయంలో స్త్రీలు శ్రద్ధచూపుతున్నారు.

శారీరకంగానేకాదు మానసికంగాకూడా స్త్రీలు మారాడు. ఏదోఒక పని కల్పించుకుని కాస్త చలాకీగా వుండాలనికి ప్రయత్నంచేయడంలో-స్వయంద వేపకు ప్రాముఖ్యం హెచ్చింది. ఇంట్లో అలంకరించుకుని కూర్చోడంకాదు. బయటి ప్రపంచంలో ఏం జరుగుతోంది. దాన్లో మామంచాగం ఎంచుకో కల్గుతున్నాం అని స్త్రీలు చూస్తున్నారు. చేతివసులో తలమునకలవుతున్నారు. కాలక్షేపం కోసం. సారీపేట్టు పెడుతున్నారు: బృందాలుగా మహిళామండలి కార్యక్రమాలలో పాల్గొంటున్నారు అంచేత పని చేస్తున్న చేయకపోయినాకూడా యీ తరపు స్త్రీ- చిక్కగా వుండాలని ఎదుట చూస్తుంది... వ్యక్తిగా యింత మారిన స్త్రీలు ఉద్యోగ ప్రదేశాలలోనూ. యింట్లోనూ అవసరాన్నిస్తేనే పనిచేస్తున్నారు. దీనికి కారణం వారి చుట్టూవున్న వుదుపులద్యుత్పరంలో మార్పు రాకపోవడమే. ఎప్పటిలాగే స్త్రీ అణిగిమణిగి అక్కలో సింబెలాగా వుండాలి అనుకుంటాడు మగవాడు. అదే పనయింలో- చక్కని ఉద్యోగం, చక్కని జీతం ఎదుట చూస్తున్నాడు. ఈ ఎదుట చూడ్డంలో స్వార్థ మేగాని తన అర్ధభాగపు అర్థిక స్వేచ్ఛతను గుర్తించడానికి విరాకరిస్తున్నాడు. అందుకే ఎదుటువారి- విరక్తదాస్యలాగా తన అర్థభాగముందు ప్రవర్తించాల్సి వస్తుంది స్త్రీకి- డబ్బు సంపాదిస్తున్నా- తన అర్థులకి కొలబద్ధ భర్త చేతనే వుంటుంది స్త్రీకి- మారిన స్త్రీ ఆ మార్పువల్ల ప్రయోజనం జరుగుతుందంలేదు. అంచేతనే స్త్రీలలో ఒక రకపు ఆందోళన చోటు చేసుకుంటూందని పిస్తుంది. ఏం చేసినాయంలేదో అన్న నిర్లిప్తత కృంగతిస్తుంది అధునిక స్త్రీని.

దీనికి పరిష్కారం ఎవరు ఆలోచించాలి పట్టాలుపరిచినంత మాత్రాన జరిగేది ఏమీలేదని. కిరూపించబడింది కదా. మరింత యీ ఆవంత్సస్థితి తొలగడానికి మార్గం: "చదువుకోక పోవడం, ఉద్యోగాలు చెయ్యకుండా వుండడం, చిన్నవయస్సులో పెళ్ళి... ఇవన్నీ పాద్యం చేస్తామా: అప్పుడు యిచేంలేని మన ముందుతరపు ఆవంత్సస్థి పట్టుకోదా: అయినా కాలంవెక్కి మళ్ళడు. అందుకే ముందుచూపు కావాలి. యీ ఆవంత్సస్థితి పరిష్కారాన్ని చూపవచ్చు.

- కె. రామలక్ష్మి

ఫ్లూ జ్వరానికి ఇక గుడ్ బై!

ఫ్లూ జ్వరం గురించి అందరూ వినే వుంటారు. అది వచ్చి పనప్పుడులలిగే వరి తాపాన్ని కూడా అనుభవించే వుంటారు. ప్రపంచ వర్యంతంగా మానవాళిని పట్టి పీడిస్తున్న ఈ జ్వరం ఇన్ఫ్లూయెంజా వైరస్‌వల్ల సోకుతోంది. ఈ వైరస్ కణాలమీద తన సంఖ్యను ద్విగుణీకృతం చేసుకోగలదు. ఈ కారణం చేత ఫ్లూ అతిత్వరితంగా ఎక్కువమందికి సోకుతుంది.

ఫ్లూ జ్వర విచారణకు వాక్సిన్‌లు లేక పోలేదు. వాక్సిన్ తయారు చేసి దాని ప్రభావం ఎలా ఉంటుందో పరీక్షించి దాని వాడకాన్ని నిర్ధారించేలోగా ఆ వైరస్‌కాస్తా ఉత్పరివర్తనం చెంది కీలకమైన ప్రోటీన్‌ను మార్చుకొంటోంది. దీంతో ఎంతో కష్టపడి రూపొందించిన ఈ వాక్సిన్ నిరుపయోగమై పోతోంది. ఈ కారణం చేతనే ఇప్పటివరకూ అంటే గత అరవై సంవత్సరాలుగా ఎవిమిది వాక్సిన్‌లను తయారు చేసిన వుటికీ ఫ్లూజ్వరాన్ని అరికట్టడం సాధ్యం కాకుండా ఉంది.

ఇన్ఫ్లూయెంజా వైరస్‌లో ఉత్పరివర్తనం వల్ల మార్పు చెందకుండా ఉంచే కీలకమైన అంశం ఏదైనా ఉందేమోనని శాస్త్రజ్ఞులు ఎడతెరపి లేకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. సోవియట్ యిన్‌స్టిట్యూట్ ఆఫ్ యిమ్యూనాలజీ శాస్త్రజ్ఞుల కృషి వలితంగా ఈ వైరస్‌లో ఉత్పరివర్తనం జరిగినప్పటికీ మార్పు చెందని అతి సూక్ష్మమైన ప్రోటీన్‌భాగం కణత్వంలో గోచరించింది. ఈ భాగం ఈ వైరస్ లోని అన్ని తెగలలోనూ ఉండడం గమనించిన దగ్గ విషయం. అతి కీలకమైన ఇరవై అమైనో అమ్లాల గొలుసు ఈ భాగం!

ఫ్లూ జ్వరాన్ని కలిగించే వైరస్‌లో ఉత్పరివర్తనంచెందని ప్రోటీన్ భాగాన్ని తమకోక్కగలిగినా ఆ భాగాన్ని పరాయి భాగంగా గుర్తించి స్వందించ గలిగే శక్తి మన తెల్ల రక్తకణాలకు లేకపోవడం సమర్థవంతమైన వాక్సిన్ తయారీకి పెద్ద విఘాతాన్ని కలిగించింది. అయితే ఎంతో కష్టపడి ఈ సమస్యకొక అనుసరణీయమైన పరిష్కారాన్ని సోవియట్ శాస్త్రవేత్తలు సూచించగలిగారు

ఉత్పరివర్తనం చెందిన మార్పు ఉందని వైరస్ ప్రోటీన్ భాగానికి తెల్ల రక్తకణాలు స్పందించి ప్రతి దేహాలను రక్తంలో రూపొందించేటట్లు చేయడానికి వీలుగా ఒక సింథెటిక్ పాలిమర్‌ను అనుసంధాన పదార్థంగా ఉపయోగించారు. పాలిఎలక్ట్రోలైట్ అనబడే ఈ పదార్థానికి తెల్ల రక్తకణాల నుంచి వైరస్‌ను ఎదురించే ప్రతిదేహాలను ప్రతిభావంతంగా రాబట్టగల శక్తి ఉంది. ఈ పదార్థాన్ని మాస్కో విశ్వవిద్యాలయంలో ఇటీవలే సృష్టించి వైరస్ ప్రోటీన్ భాగంతోకలిపి పరిశోధనలకు గురిచేశారు.

సోవియట్ శాస్త్ర నిపుణుల సమిష్టి కృషి వలితంగా ఫ్లూ జ్వర నివారణకు అమోద యోగ్యమైన వాక్సిన్ రూపొందింది. ఈ వాక్సిన్ సార్వజనీకమైనదే కాదు, సార్వకాలిక మైనది కూడా! పైగా ఇందులో ఉపయోగించిన పాలీ ఎలక్ట్రోలైట్ వల్ల ఎటువంటి అపాయమూ లేకపోగా, రోగ నిరోధక శక్తి మరింతగా పుంజుకునేటట్లు ఈ పదార్థం సహకరిస్తుందని ఎన్నోపరిశీలనలు వెల్లడి చేస్తున్నాయి. ఈ వాక్సిన్‌ను ప్రయోగాత్మకంగా చుంచెలుకల మీద ఉపయోగించి పరిశీలించడం జరిగింది. ఒక్క చుంచెలుక కూడా ప్రమాదానికి గురికాలేదు. సాధారణ ఆరోగ్యస్థాయి కొంచెం కూడా దెబ్బ తినలేదు.

అన్ని విధాలుగా సంతృప్తిని కలిగించే ఈ వాక్సిన్ తయారీకి పాలీ ఎలక్ట్రోలైట్, వైరస్ కణత్వంలో ఉంటే ప్రోటీన్ అణువు ఎక్కువ మోతాదుల్లో కావాలి. పాలీ ఎలక్ట్రోలైట్‌ను కృత్రిమంగా తయారు చేయవచ్చు కాని, వైరస్ ప్రోటీన్ అణువును ఎలాగ సంపాదించడం? ఈ సమస్య తన్నెత్తక ముందే దీనికి కూడా పరిష్కార మార్గాన్ని చూపారు సోవియట్ శాస్త్రజ్ఞులు! పాలీఎలక్ట్రోలైట్ మాదిరే వైరస్ అణువును కూడా ప్రయోగశాలలో కణాల మీద తయారు చేయవచ్చని వారు నిరూపించారు. కీలకమైన ఇరవై అమైనో అమ్లాల ద్వారా వైరస్ ప్రోటీన్ అణువును సునాయాసంగా తయారు చేసారు. వైరస్‌ను పట్టి, ప్రయోగశాలలో పెట్టి అతి జాగ్రత్తగా అభివృద్ధిపరచి, వాక్సిన్ తయారీకి వాటిని ఉపయోగించడం వంటి సమస్యలే ఉండకుండా చేసారు. వాక్సిన్ అవసరమైనప్పుడు పాలీ ఎలక్ట్రోలైట్ వైరస్ ప్రోటీన్ - రెండూ కూడా కృత్రిమంగా తయారు చేసి అనుగుణ్యంగా వాడుకోవచ్చు. వాక్సిన్ ప్రభావం- స్వాభావిక వైరస్ ప్రోటీను నుంచి తయారు చేసింది అయినా, కృత్రిమంగా రూపొందించిన వైరస్ ప్రోటీను నుంచి తయారు చేసింది అయినా ఒకే విధంగా ఉంది. దీంతో ఇన్ఫ్లూయెంజా శాశ్వత నివారణకు వలసిన వాక్సిన్ తయారీకి ఏ విధమైన ఆటంకమూ లేక పోయింది.

విశ్వం వేలాది మంది. ఫ్లూతో బాధపడవలసిన అవసరం ఇక మీదట ఉండబోదు, ఇన్ ఫ్లూయెంజా అంటే ఏమిటి? అని అడిగే దశకు అతి కొద్ది రోజుల్లోనే మనవాడు చేరుకొంటాడు. ఇందుకు శాస్త్రజ్ఞులు ఎంతైనా అభినందనీయులు!

-డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు

"వేటగాళ్లు"లో భానుచందర్, రామకృష్ణ హెగ్డే

"పరాజితు"లో జయమాలిని, ఆనంద్‌బాబు

"తుది మెరుగులు దిద్దుకుంటున్న వేటగాళ్లు"

"పేద నాట్రోత్తదనాన్ని ప్రేక్షకులకు చూపించాలి... ప్రేక్షకులకన్నా అంటాడు గల్గిన చిత్రాన్ని తీయాలి" అనే దృక్పథంతో ఎన్నో అనువాద చిత్రాలు నిర్మించి.... దక్షతగల్గిన ఓ దర్శకుని నిర్మాత అని పల్లారిలోనూ నేడు అన్నించుకుంటున్న యువకుడు... బి. ఎ. పట్టభద్రుడు అయిన కోమలదాబు తొలిసారిగా నిర్మించిన "వెరయిటీ కథాచిత్రమే "వేటగాళ్ళు".

ఆరొటీన్‌గా వస్తున్న కథాచిత్రాలకు భిన్నంగా... విభిన్నమైన స్టైల్‌లో డబ్బుకు వెనుకాడకుండా... ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా యీ చిత్రాన్ని నిర్మించడం జరిగింది. రీరికార్డింగ్... మిక్సింగ్ అన్ని కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. జూన్‌లో చిత్రాన్ని విడుదల చేస్తున్నాము" అని వివరించాడు కోమల దాబు.

"వేటగాళ్ళు"గా భానుచందర్-రామకృష్ణ హెగ్డే ముఖ్యపాత్రలు పోషించిన యీచిత్రంలో రంగనాథ్, గిరిబాబు, చేలు, ఎ.యల్. నారాయణ, అనూరాధ, డిస్కో శాంతి యితర పాత్రధారులుగా ఉర్వశి కథానాయిక.

జి. వి. శేఖర్ దర్శకత్వంలో కోమల సత్యనారాయణ నిర్మించాడు యీ చిత్రాన్ని. సమర్పణ-కోమలదాబు.

సినిమా వార్తలు

విడుదలకు సిద్ధమైన "పరాజిత"

లక్ష్మీపద్మావతి పిక్చర్స్ పతాకంపై యువనిర్మాతలు జాగర్లమూడి అనిల్ కుమార్, జాగర్లమూడి తిరుపతియాదు కలసి శ్రీలంకనచ్చే చక్కని చిత్రంగా రూపొందించిన "పరాజిత" అన్ని కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.

అగ్రనటి జయసుధ "పరాజిత"గా అపురూపమైన పాత్రలో సజీవమైన నటనను ప్రదర్శించారు. "మళ్ళీ చాలా రోజుల తర్వాత చాలా చక్కనిపాత్ర చేసానన్న తృప్తికల్గింది నాకు" అని ఆమె "ఆంధ్రపత్రిక"కు ఓసందర్భంలో అన్నారు. "ప్రతిఘటన" తర్వాత మళ్ళీ తరణ్‌రాజ్‌కు అంతటిపేరు యీచిత్రంతో వస్తుందని... చాలా చక్కని పాత్రకు పరిపూర్ణ న్యాయం చేసారని.... ప్రతి సన్నివేశంలోనూ అతని హావభావాలు... డైలాగ్ డెలివరీ బాగుందని రవన్‌మూసిన కొందరు ప్రముఖుల అభిప్రాయం.

జయసుధ తనయుడుగానూ తులని ప్రియుడుగానూ బ్రేక్‌డాన్స్‌లో అందివేసిన కళాకారుడుగానూ అనంద్‌బాబు యీ చిత్రంలో నటించగా జయమాలిని తదితరులు యితరపాత్రలను పోషించారు.

యువదర్శకుడు జాతినేని ప్రసాద్ స్క్రీన్‌ప్లే... దర్శకత్వంలో నిర్మాణం పూర్తిచేసుకుని అతి త్వరలో విడుదలకు సిద్ధమైన చిత్రం "పరాజిత."

-జగన్

పోలీసులు - చట్టాలు

రాజ్యాంగం, చట్టం అనేవి ప్రజా స్వామ్య వ్యవస్థ యొక్క విశిష్ట లక్షణాలు. ఎంతటి వారైనాసరే చట్టానికి లోబడి ప్రవర్తించవలసిందే. చట్టాన్ని ఎవరు, ఎందుకు అతిక్రమించినా అది నేరమే.

నేరాలను నిర్ణయించి శిక్షలు ఖరీం చేయడానికి "న్యాయవ్యవస్థ" అనే రాజ్యాంగాంగం ఏర్పాటు చేసుకున్నాం. అలాగే రాజ్యాంగ అతిక్రమణల విషయానికి రాజ్యాంగబద్ధంగానే ఏర్పరచుకోబడిన ఒక యంత్రాంగమే "పోలీసు వ్యవస్థ" ఏ యంత్రాంగమైనా రాజ్యాంగ నిర్దేశాలకు లోబడి చట్టాల పరిధికి పరిమితమై తనదైన ధర్మాన్ని నిర్వర్తించాలి. కంటికి రెప్పలా రాజ్యాంగాన్ని కాపాడుతూ సామాజిక భద్రతనూ క్రమబద్ధీకరించవలసిన యీ రెండు అంగాలు. తప్పుదిక్కారాలు సాగించడం ఏ మాత్రం ఉపేక్షించరాని విషయం.

మన రాష్ట్రంలో పోలీసువారి చట్టదిక్కారాలు, రాజ్యాంగ అతిక్రమణలకు ఒక పరిమితి అంటూ లేకుండాపోయింది.

"నేరముశిక్ష" అనేవి చట్టబద్ధంగా న్యాయస్థానాలే నిర్ణయించబడవలసిన అంశాలు. ఇది పోలీసువారి రాజ్యత ఎంతమాత్రం కాదు. మన రాజ్యాంగంలో వేర్వేరు "అధికారాలు"లను వేటువేటి వ్యవస్థల మధ్య అనగా పోలీసు శాఖ న్యాయస్థానాల మధ్య విభజించుకున్నాం. "నేరముశిక్ష" అనేవి వ్యక్తిగతంగాకాక చట్టబద్ధంగా నిర్ణయించవలసిన అంశాలు. పౌరులను శిక్షించే బాధ్యతను పోలీసువారు తమకు తాముగా అపాదించుకోవటం, కాని అధికారాన్ని చలాయించటం ప్రజాస్వామ్యం అంగీకరించదు. పోలీసులైనా చట్టానికి అతీతులేం కాదు. చట్టానికి లోబడి వ్యవహరించ వలసిన వారే.

ఏప్రిల్ 2 29 తేదీలలో ప్రకాశం జిల్లా కొత్తపట్టణం హైదరాబాదు నగరంలోని రామ్‌నగర్‌లో అరెస్టుచేసి తీసుకుపోయిన ఇద్దరు రౌడీషీటర్లను ఇంతవరకు కోర్టుకు హాజరుపరచకపోవటం. వారిని ఎలా చేసింది తెలపక రాచరిక చట్ట దిక్కారమే. 6 నెలల క్రితం హైదరాబాద్‌లోనే పోలీసులు అరెస్టుచేసి తీసుకపోయిన బెంజిమన్, పంజీపుల గురించిపోలీసులనుండి ఏ సమాచారం లేదు. రౌడీషీటర్స్ పేరుతో వారిని భావిస్తే అరెస్టుచేసి వారిని న్యాయస్థానానికి పన్నగించవలసిన వారి చట్టబద్ధ విధి. అది అలిఖితమేయం, అలిఖితమేయం కూడా. అలాచేయని పోలీసులుకూడా చట్ట వ్యతిరేకులే, న్యాయస్థాన నిపుణులు, లోతు తెరిగిన ప్రసిద్ధ న్యాయవాది "పార్టీ వాలు" "పోలీసురాజ్యం"లను గూర్చి చేసిన హెచ్చరిక నిజమైనదే.

ప్రభుత్వం నిష్పక్షత, నిర్లక్ష్యాలను విడచి తక్షణం తుదుకైన దొరతనతో ప్రజాస్వామిక విలువలను, విధానాలను పరిరక్షించాలి. పోలీసువారు అరెస్టుచేసిన పైరౌడీషీట్స్‌నేగాదు ప్రతి పౌరునికూడా తక్షణం కోర్టుపరుచు హాజరుపర చేయుకు తగిన చర్యలు గైకొనాలి. "పోలీసు నేరాలు"మండి పౌరులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ కల్గించటం ప్రభుత్వం తన ప్రజాస్వామిక ప్రథమ బాధ్యతగా గుర్తించాలి.

-అరుణాంబరం

ఆధునిక వీధి నాటకాలు

యలమంచిలి, జూన్ 3 : పశ్చిమ జిల్లా కలెక్టరు శ్రీ కె. వి. రావు అధ్యక్షత సేరకు విశాఖ జిల్లా సాంస్కృతిక మండలి, నాట్యధారణి సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆధునిక వీధి నాటకాల ప్రదర్శన మే 19 నుండి 25వ వరకు జిల్లాలోని 37 రెవిన్యూ మండలాల్లో జరిగింది.

యస్. రాయవరం, నక్కపల్లి, పాయకరావు పేట, కొటవురట్ల, రోలుగుంట, నాతవరం, గోలుకొండ, కృష్ణాదేవిపేట, నర్సీపట్నం మండలాల్లో జరిగిన ఈ ప్రదర్శనలను ఆదాల గోపాలం తిలకించారు.

ఈప్రదర్శనలలో "జంతర్ మంతర్ మామూళ్ళు" "జనగీతం" "టామీ .. టామీ...దామీ" "ఊరేగింపు" ముఖ్యమైనవి.

ఈ ప్రదర్శనలపై వచ్చిన అభిప్రాయాలను పరిశీలిస్తే నాటకకళ ఇంకా బ్రతికే వుందని, సమాజాన్ని నాటకం ద్వారా సంస్కరించ వచ్చునని. ప్రేక్షకుల్లో కళాతృష్ణను పెంచడానికి, సామాజిక చైతన్యం తీసుకు రావడానికి అవకాశం ఇంకా వుందని స్పష్టమైంది

జనగీతం నాటికను, జంతర్ మంతర్ మామూళ్ళు నాటికను అంధ్రా యూనివర్సిటీ స్టేజి డైరెక్టరు శ్రీ అత్తిలి కృష్ణారావు రచించారు.

ఈ ప్రదర్శనల్లో శ్రీమతి విజయలక్ష్మీరెడ్డి, శ్రీయుతులు యాదావిత్తల సూర్య ప్రకాశం, అంధ్రి శివరామలింగస్వామి, అయ్యల సోమయాజుల గోపాలకృష్ణ, రాందండ్, హరికృష్ణ ప్రసాద్ కవిప్రసాద్, దిరంజీవి చిట్టిబాబు ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాలకు జిల్లా సాంస్కృతిక మండలికి చెందిన శ్రీ అయ్యల సోమయాజుల గోపాలకృష్ణ, జిల్లా పౌర సంబంధ శాఖకు చెందిన శ్రీ ఎమ్. మధుసూదనరావు అదేర్యంవహించారు.(క)

పెనుమంట్ర సమితి రోడ్లకి 13 లక్షలు

అత్తిలి, జూన్ 3 : పెనుమంట్ర పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షుడు శ్రీ మంతెన భావరాజు అధ్యక్షతనజరిగింది. సోమరాజు ఇల్లెంద పర్రు గ్రామానికి పబ్బిడీబియ్యం తగినంతగా అందటంలేదని ఆ గ్రామ సర్పంచ్ శ్రీ ద్వారంపూడి అమ్మిరెడ్డి పిర్యాదు చేశాడు.

బల్లిమగుటూరు గ్రామంలో విద్యుత్ సదుపాయం కల్పించాలని సమితి అధ్యక్షుడు శ్రీ భావరాజు విద్యుత్‌బోర్డును కోరుతూ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించారు ఈ గ్రామకేశాడు హరిజన పేటకు 1971 నుండి విద్యుత్ ఉండటం గమనార్హం. కాగా వెంకట్రాపు పురానికి విద్యుత్ సదుపాయం కల్పించాలని ఆ గ్రామ సర్పంచ్ కోరాడు.

జాతీయగ్రామీణ ఉపాధిపథకంక్రింద సమితిలో 12 రోడ్లు నిర్మాణానికి రు. 13,30,000. పదహారు పాఠశాల భవనాల నిర్మాణానికి రు. 8,14,000. ఐదు పంచాయితీ భవనాల నిర్మాణానికి రు. 2,75,000 మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని సమావేశం కోరింది. పెద్యూళ్లుకొలాల కార్యాచరణ ప్రణాళిక క్రింద 6 రోడ్లు నిర్మాణం కోసం రు. 3,14,000. ఆరు పాఠశాల భవనాలకు రు, 1,36,000 మంజూరు కోరుతూ సమావేశం తీర్మానించింది.

ఆరుసంవత్సరాలు దాటిన పిల్లలను చిల్డ్రన్స్‌హోమ్‌లో చేర్పించేందుకుగాను, వితంతు శరణాలయాలలో చేరేందుకు వితంతువుల మండి దరఖాస్తులను స్వీకరించి పంపాలని సమితి స్త్రీశిశుసంక్షేమ విస్తరణాధికారి పిల్లడించాడు. ఈ ఆర్థిక సంవత్సరం పెనుమంట్ర సమితికి 12 లక్షలు పబ్బిడీ అందబేయనెంచినట్లు డి.ఆర్.డి.ఎ, అధికారి ఒకరుతెలిపారు.

పెనుమంట్ర, అత్తిలి, నిడదవోలు గ్రామాలలోని వైద్యశాలలకు ఒక్కొక్క దానికి 5 వేలు రూపాయలు వంతున మందులకై సమితి విడుదల చేయగా, ఏలేటిపాడు, మునమర్రు కంసాలేరులో ఉన్న రూరల్ డిస్పెన్సరీలకోసం 3వేలు మందులకోసం విడుదల చేశారు.

సత్తా రామేశ్వరంలో పంగిగ్రాంటు క్రింద 15 వేలు అందనాలో కూడిన మదుగుదొడ్డిని సమావేశం మంజూరు చేసింది. కొత్తపాడు హరిజనపేట, అలమూరు శివాడు కోమటిచెర్వు, చేలంగి, యస్.ఐ. పర్రులలో ఒక్కొక్క పాఠశాల భవనం 66 వేలు వంతున నిర్మించ నెంచగా 1 లక్ష 38 వేలు జాతీయ గ్రామీణ ఉపాధిపథకంవిధులు మంజూరు కోరుతూ సమావేశం తీర్మానించింది.

అంతకుముందు ప్రఖ్యాత ఇంజనీర్ శ్రీ కె. ఎల్. రావు, సమితి జూనియర్ అసిస్టెంట్ వి. మస్తాన్ మృతిపట్ల సమావేశం సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఇన్‌చార్జి బి.డి.ఒ. శ్రీ కె. రామకృష్ణం రాజు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు (క)

రేపల్లె పురపాలక సంఘ సమావేశం

రేపల్లె, జూన్ 3 : రేపల్లె పురపాలక సంఘ సాధారణ సమావేశం చైర్మన్ దాక్టరుమైనేని సీతారామయ్య అధ్యక్షతన జరిగింది, కౌంటర్ సుప్రసిద్ధ ఇంజనీరు స్వర్గీయ కె. యల్. రావు, అజయ్ ముఖర్జీ, దగ్గుపాటి చౌదరిల మృతికి సభ్యులు శ్రద్ధాంజలి ఘటించారు, పురపాలకసంఘ భూములు, స్మశాన పరిసరాలు గత సంవత్సరం వేలం వేసి సరిహద్దులుచూపనికారణాన రద్దుఅయినవని చైర్మన్ వివరించి, తగినంత ముందుగ ముప్పివల్ల భూముల పరిహద్దుల నిర్ణయించే వేలం పాట ద్వారా అధిక ఆదాయం వచ్చునట్లుచూడాలని నిర్ణయించారు. ఇతర పరిపాలనా విషయాలను పరిష్కరించి ప్రభుత్వం మార్గదర్శక సూత్రాలననుసరించి పురపాలక సంఘం ప్రారంభించి కొంత అమలు పరచిన పనులు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన వలసి ఉండునని క్రొత్తగ పనుల అనుమతించుటలోని విజ్ఞతను వర్తించాడు (క)

గుంటూరు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయ పని తీరు

రేపల్లె, జూన్ 3 : గుంటూరు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి అధికారి యువకులను, యువతులను వివిధ కారణాలతో తమ ఆఫీసు చుట్టూ త్రిప్పుతే కారణం దురూహ్యాలు, రేపల్లె నుండి ఇంటర్ మీడియట్ పాసై రిజిష్టరు చేయించుకొనిన వ్యక్తికి అదనపు అర్హతను సంపాదించుకొని తన రిజిస్ట్రేషన్ కార్డులో నమోదు చేయమని కోరగా, మొదటి రిజిస్ట్రేషన్‌రద్దుచేసి ఈ రోజున క్రొత్తగా రిజిస్ట్రేషన్ చేయించుకొన్నట్లు మాత్ర మే నమోదు చేయడమని తమ జాబేదార్లతో చెప్పించుట. అభ్యర్థి స్వయంగా రావలెననుట ఊరికి దివర అఫీసుకి 11 గంటలకి వచ్చి సాయంత్రం 4 గంటల వరకు అభ్యర్థులను ఉంచుట మొదలగు చర్యలవల్ల జిల్లాలో ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజికి దిగా పోతూరువుతున్న అభ్యర్థులు తమ తీవ్ర విరక్తను తెలుపుతున్నారు. (క)

వీరవాసరంలో స్పీడు బ్రేకర్లు వేయాలి

వీరవాసరం, జూన్ 3 : స్థానిక జూనియర్ కళాశాలవద్ద భీమవరం నుండి పాలకొల్లు వెళ్ళే అర్. టి. సి. బస్ అల్లు జోగినాయుడు అనే సైకిలిస్టును డీకొనగాకాలుసైతిప్రగాయమైంది. గాయాలు తగిలిన అతన్ని భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. ఇటీవల కాలంలో వీరవాసరంలో తరచూ రోడ్ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్పీడ్ బ్రేకర్లు వేయాలని ఎంతో కాలంగా గ్రామ పంచాయితీ, ప్రజలు ఎన్ని విజ్ఞప్తులు చేస్తున్నా స్పీడ్ బ్రేకర్లు వేయడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. వెంటనే వీరవాసరం పంచాయితీ తీర్మానం ప్రకారం స్పీడ్‌బ్రేకర్లు వేయాలని ఆర్. అండ్. బి వార్ని ప్రజలు కోరుతున్నారు. (క)

ఇటుకల కరువు

వీరవాసరం, జూన్ 3 : మే నెలలో వర్షం కురవడం వల్ల వీరవాసరం పరిసర గ్రామాలలో వేలాది ఇటుకతయారు చేసే వ్యాపారస్తులు వర్షంలో ఇటుకలు తడిసి కరిగి పోయిన కారణంగాను, కాల్చిన బట్టీలు అరిబోయి వేలాది రూపాయలు నష్టపోయారు. అకాల వర్షంవల్ల ఈ ప్రాంతంలో గృహ నిర్మాణాలకు ఇటుక కరువు వచ్చి రేటు విపరీతంగా పెరిగే ప్రమాద ముందని గృహనిర్మాణదారులు ఆందోళనచెందుతున్నారు. (క)

లూనా, గేదెల దొంగ

వీరవాసరం, జూన్ 3 : లూనా మోటార్ సైకిల్ దొంగిలించిన నేరానికి ఏలూరుకు చెందిన శేఖర్ అనే వ్యక్తిని వీరవాసరం పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ ఎస్. శీతారామస్వామి అరెస్టు చేసి పట్టు, భీమవరం కోర్టుకు ముద్దాయిని పంపినట్లు అదే ముద్దాయి ఒక గేదె, దూడను కూడా దొంగిలించినట్లు ఒప్పుకొన్నాడని పోలీసులు తెలిపారు. (క)

ఆదర్శఉపాధ్యాయులు శ్రీ కె.పుష్పనాథం

విద్యా ప్రమాణాలు రోజురోజుకి పతనమవుతున్నాయన్న విమర్శ పర్వత్రా వినవస్తున్న ఈ రోజుల్లో త్రికరణ శుద్ధిగా తన జీవిత పర్యస్వాన్ని ఉపాధ్యాయ వృత్తికే అంకితంచేసి మూడు దశాబ్దాల మంది బోధకులుగా, ప్రధానోపాధ్యాయుడిగా విద్యార్థుల స్థాయిని పెంచుతూ మంచి పలితాలు సాధిస్తున్న అవిరామ కృషీవలుడు, నల్లగొండ జిల్లాలోని ఆలేరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. పుష్పనాథం. కరీంనగర్ జర్నలిస్ట్ ఇండియా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా తన జీవితం ప్రారంభించిన శ్రీ పుష్పనాథం ఆంగ్లభాషా బోధకుడుగా పనిచేస్తూ విద్యార్థులచేత ప్రశంసలందుకున్నారు. ఆయన వద్

బర్నాలా మంత్రివర్గ సభ్యుల శల్యపరీక్షకు వాజ్‌పేయి డిమాండ్

న్యూఢిల్లీ, జూన్ 3

బర్నాలా మంత్రివర్గ సభ్యులను శల్య పరీక్షకు గురి చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి డిమాండు చేశారు. పంజాబ్ మంత్రులు కొందరు పెర్రరిస్టులతో కుమ్మక్కయినారన్న ఆరోపణల దృష్ట్యా ఇది అవసరమని ఆయన అన్నారు.

పంజాబ్‌లో సైన్యాన్ని వినియోగించాలని డిమాండ్ చేస్తూ బోట్ క్లబ్ వద్ద నిలో ధరణా జరుపుతున్న అమృత్‌సర్, గురుదాస్‌పూర్ జిల్లాల బి. జె. పి. కార్యకర్తల నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ వాజ్‌పేయి గుర్తింపబడిన పెర్రరిస్టులు కొందరు మంత్రులకు సేటాయింపబడిన కార్లలో తిరుగుతూ కనిపించారన్న ఆరోపణలు వున్నాయని అన్నారు.

ప్రభుత్వంలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించటానికి, పంజాబ్‌నుంచి అల్పసంఖ్యాక వర్గాలవారి వలసను అరికట్టడానికి ఈ ఆరోపణలను పరిశీలించవలసిన అవసరం ఎంతైనా వుందని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

పంజాబ్‌లోని నాలుగు జిల్లాలలో సైన్యాన్ని వినియోగించాలని శ్రీ వాజ్‌పేయి గట్టిగా డిమాండ్ చేశారు. పరిపాలనా యంత్రాంగం, పోలీసుశాఖ నిస్పందిని శల్య పరీక్షకు గురిచేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

పెర్రరిస్టులతో ప్రభుత్వోద్యోగులకున్న సంబంధాలు సంబంధించిన వార్తలు పంజాబ్‌లోని మూడు పరిహద్దు జిల్లాల నుంచి మాత్రమే అందుతున్నాయని శ్రీ వాజ్‌పేయి అన్నారు. అల్పసంఖ్యాక వర్గాలలో విశ్వాసం నెలకొల్పటానికి ఈ జిల్లాలలో శాంతిభద్రతల పరిరక్షణకు విశ్వాసార్హమైన, సమర్థులైన ముగ్గురు జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు నిస్పందిని ప్రభుత్వానికి దొరకటం లేదా అని శ్రీ వాజ్‌పేయి ప్రశ్నించారు.

అకాలీదళ్‌లో వచ్చిన చీలికను ప్రస్తావించి శ్రీ వాజ్‌పేయి యిందులో కేంద్రానికి ప్రమేయం లేదనటానికి వీలులేదని అన్నారు.

"అకాలీదళ్‌ను సమైక్యంగా వుంచటం మన పనికాదు. అయితే ఇటీవలి చీలిక పెర్రరిస్టులకు ప్రోత్సాహాన్నిచ్చింది కాబట్టి దీనిని పట్టించుకోకుండా వుండలేము" అని ఆయన అన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సైన్యాన్ని వినియోగించటాన్ని తమపార్టీ దీర్ఘకాలంగా వ్యతిరేకిస్తూ వచ్చిందని, అయితే పంజాబ్ పరిస్థితి పూర్తిగా వేరని ఆయన అన్నారు. రాష్ట్ర పోలీసులోని ఒకవర్గం పెర్రరిస్టులతో కుమ్మక్కు అవటమో, లేక అల్పస్థైర్యాన్ని పూర్తిగా కోల్పోవటమో జరిగిందని అన్నారు.

స్థానిక పోలీసులు సేకరించే రహస్య సమాచారం ప్రాతిపదికపైన మాత్రమే కేంద్ర రిజర్వుపోలీసు దళాలు, పరిహద్దు భద్రతాదళాలు సమర్థంగా పనిచేయగలవని ఇప్పుడీ రెండుదళాలలో పైతం అల్పసంఖ్యాక వర్గాలలో విశ్వాసం కొరవడిందని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

ఈపరిస్థితులలో అల్పసంఖ్యాక వర్గాలు వలసపోవటాన్ని అరికట్టాలంటే సైన్యాన్ని వినియోగించటం తప్పనిసరి అని శ్రీ వాజ్‌పేయి అన్నారు. ఈవలస యిలాగే కొనసాగితే దేశంలోని యితరప్రాంతాలలో తీవ్రపరిణామాలు సంభవించ వచ్చని హెచ్చరించారు.

పంజాబ్ అంతటా సైన్యాన్ని వినియోగించాలని తమపార్టీ డిమాండ్ చేయటం లేదంటూ శ్రీ వాజ్‌పేయి "పరిమిత ప్రాంతంలో పరిమితకాలానికి మాత్రమే సైన్యాన్ని వినియోగించాలని కోరుతున్నాం. ఇందువల్ల రాష్ట్ర ప్రభుత్వం అల్పసంఖ్యాక వర్గాల విశ్వాసాన్ని తిరిగి పొందవచ్చు" అన్నారు.

హింసాకాండను అణిచివేస్తూ శ్రీ వాజ్‌పేయి "హింస హింసే" అది పంజాబ్‌లో జరిగినా దేశంలో మరెక్కడ జరిగినా అది గర్హనీయమే" అన్నారు.

కొందరు హిందూ యువకులు త్రిశూలాలు ధరించటం హాస్యాస్పదంగా వుందని అంటూ ఇలాంటి వేషాలవల్ల వాతావరణ పరిస్థితి మరింత దిగజారిపోతుందని ఆయన అన్నారు.

బోట్‌క్లబ్ వద్ద రోజంతా జరిగిన ధరణాలో అమృత్‌సర్, గురుదాస్‌పూర్‌లకు చెందిన 1700 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. వీరిలో కొందరు పిల్లలు కూడ వున్నారు.

మెదక్‌లో చక్కెరఫ్యాక్టరీ

హైదరాబాద్, జూన్ 3.

మెదక్ జిల్లా మెంబాడిపల్లిలో 15కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రభుత్వ రంగంలో ఒక చక్కెర ఫ్యాక్టరీని నెలకొల్పాలని కూడా నిర్ణయించినట్లు ఈ ఫ్యాక్టరీకి సంవత్సరానికి 1250 టన్నుల చెరుకును ఆడించే స్థోమత ఉంటుందని ఎన్‌టిఆర్ చెప్పారు.

'కొండలలో నెలకొన్న' వానికి నగల 'షో' ఎందుకు?

హైదరాబాద్, జూన్ 3:

భగవంతుడు అవసరంలో వున్న వారి పట్ల అదరంచూపుతాడని, నిర్లక్ష్యం చేయబడవలసిన ఆయనకు అత్యంతప్రీతిపాత్రులని, వారిని ఆదుకోవటమే ఆయనకు యిష్టమని తి.తి.దే. వారు గ్రహించాలని వల్లకొండయ్యకమిటన్ సలహా యిచ్చింది.

స్వామివారుల వ్యయంలో సామాజిక చైతన్యంలోపించ రాదని, ఆ విధులు వృథా కారాదని కమిటను పేర్కొంది. పత్రికీటిటం వంటి ఆలంకారాలపై పెద్ద మొత్తాలు వ్యయించరాదని శ్రీ సి.వి. రామస్వామి అయ్యర్ అధ్యక్షతగలిగిన హెచ్.ఆర్ ఇ. కమిటన్ చేసిన హెచ్చరికను యీ నివేదిక ఉటంకించింది. పాతండిన కుందాలాలు, కిరీటాలు, ఆభరణాలు, నిధులాలు తిరిగి అమర్చటంలో మిగులు బంగారం వినియోగానికి నియమించాలని అయ్యరి కమిటను చెప్పింది.

ఆందువల్ల దేవాలయ నిర్వాహకులు తమ అభిప్రాయాన్ని, సడవడికను మార్చుకోవాలని, మారుతున్న పరిస్థితులకు, ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వారు మారాలని కమిటన్ తెలిపింది.

భగవంతుని వైభవం అలంకారాల "షో" బలన పెరుగుతుందనే తప్పుడు అభిప్రాయాన్ని వారు విడనాడాలని కమిటన్ నివేదికలో పేర్కొన్నారు.

బంగారం అమ్మేయండి

మూలవిగ్రహానికి, ఉత్సవ మూర్తులకు ఆభరణాల రూపంలో అవసరమైన విలువైన లోహాలను "పుంజవచ్చు"నని, అదనంగా వున్న బంగారం, వెండి, నగలు బహిరంగంగా వేలం వేయాలని వల్లకొండయ్య కమిటను నివేదిక సూచించింది.

అలా వేలంవేయగా వచ్చిన సొమ్మును రాష్ట్రప్రభుత్వం వున్న ప్రభుత్వ రంగ సంస్థలలో డిపాజిట్లతో సహా వడ్డీ లభించే ఇతర పెట్టుబడులుగా వేయాలని కమిటను సిఫార్సు చేసింది.

నగలు సంయుక్తకార్యనిర్వాహణాధికారి భద్రతాధికారుల కస్టడీలో పెద్దజియంగారి మఠంలో వుంచాలికాని అర్చకుని అధీనంలో వుంచరాదని కమిటను సూచించింది.

విలువైన నగలను భీమాచేయాలని, ప్రతి ఆభరణం, వస్తువు ఫోటోలుతీయాలని, వాటి డిజైనులను తయారుచేయాలని కూడా కమిటన్ సిఫార్సు చేసింది.

నగల మ్యూజియం

ఆభరణాల నివుణులు, వరాణులు అరుదైనవిగా, ప్రాచీనమైనవిగా గుర్తించిన ఆభరణాలను, వాడుకలోలేని నగలను వరైన భద్రతతల "మ్యూజియం"లో వుంచాలని కమిటను సూచించింది.

ఈ మ్యూజియం సందర్శనకు "వెల" పెట్టాలని, అవక్తికల భక్తులు, ఆభరణకళా విద్యార్థులు, మ్యూజియంల సంరక్షణాధికారులు, చరిత్ర పరిశోధకులకు దీనిలో ప్రవేశం కలిగించాలని సూచించారు.

ఈ మ్యూజియం ఏర్పాటు వలన దేవాలయ వారసత్వం వెల్లడి కావటం వారి ప్రత్యేక ప్రయోజనం పేర్కొంటుంది. ఆరుగు తుంది కనుక రాష్ట్ర ప్రభుత్వం, తి.తి.దే వారు యీ ఏర్పాటుకు తగిన శక్తులు తీసుకోవాలని కమిటను సిఫార్సు చేసింది.

తెలుగు కొసరు

తి.తి.దేలో పనుచేస్తున్న "హల్లు, సొమ్ము" "పొట్టు" వగైరా పదికావలి పదీ యిచ్చాది పదాలకు పరైన తెలుగు "మాటలు అమలు చేయాలని. వాటిని అలాగే కొనసాగనీయరాదని కమిటన్ సిఫార్సు చేసింది.

కొబ్బరి చిప్పలు రెండూ యిచ్చేయాలి

భక్తులకు వాటు సమర్పించిన కొబ్బరి కాయలకు చెందిన రెండు చిప్పలూ యిచ్చేయాలని వల్లకొండయ్య కమిటను సూచించింది. అంశేకాక అర్చకులు ఒక చిప్పను దుర్వినియోగం చేయకుండా, రెండు ముక్కలూ తిరిగిచ్చే విధంగా చట్టంలో తగిన అవకాశం కల్పించాలని కూడా యీ కమిటన్‌వారు సిఫార్సు చేశారు.

ఆందోళనకారులకు హెగ్డే హెచ్చరిక

బెంగుళూరు, జూన్ 3:

పరిహద్దు ప్రాంతాలలోని పాఠశాలలో కన్నడ భాష నిర్బంధబోధనకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఆందోళన హింసాత్మకంగా మారితే కఠిన చర్యకైకొనగలమని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే హెచ్చరించారు. సత్యాగ్రహ ఉద్యమాన్ని ఉపసంహరించుకోవలసిందిగా ఆయన మహారాష్ట్ర నాయకులకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రతిపక్ష నాయకులతో చర్చల అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, తమ ఉద్యమం గాంధేయపద్ధతుల్లో, శాంతియుతంగా సాగగలదని సంయుక్త మహారాష్ట్రసీమావివాదనిర్ణాయకులు శరద్‌పవార్, శ్రీ యస్. యం. జోషి వెలిబుచ్చిన ఆశలు వ్యర్థమయాయని, తన భయం నిజమని రుజువైందని శ్రీ హెగ్డె చెప్పారు.

హిండల్గాలో ఆదివారం జరిగినకాల్పుల గురించి న్యాయవిచారణ జరిపించాలని సమితి నాయకులు చేసిన డిమాండ్‌ను కర్నాటక ముఖ్యమంత్రి తిరస్కరించారు. ఆ సంఘటనపై మేజిస్ట్రేట్ దర్యాప్తుకు ఉత్తర్వు జారీచేశామని, ఇది చాలునని ఆయన అన్నారు.

కర్నూలుకు రావలసిందిగా శ్రీ హెగ్డె మహారాష్ట్ర నాయకులకు మరోసారి విజ్ఞప్తి చేశారు.

ఇది ఇలావుండగా మహారాష్ట్ర సీమా సమితి ఆందోళనలో భాగంగా మంగళవారంనాడు మరోదళం బెల్గాంలో సత్యాగ్రహం జరుపుతుందని ఈ దళానికి నాయకత్వం వహించే మహారాష్ట్ర జనతా పార్టీ ఎం.ఎల్.ఎ. శ్రీ విఠల్ అహ్మద్ కొల్హాపూర్‌లో విలేఖరులకు తెలిపారు. వందమంది ఈ సత్యాగ్రహంలో పాల్గొంటారు.

బెల్గాం పరిస్థితి

బెల్గాం, జూన్ 3

బెల్గాం పరిహద్దు ప్రాంతాలు సోమవారం రాత్రి ప్రశాంతంగా వున్నాయని, అవాంఛనీయ సంఘటన ఏదీ జరుగలేదనీ పోలీసులు వెల్లడించారు.

గొడవలు జరిగే అవకాశంగలదిప్పాణి, బానాపూర్, తదితర పట్టణాలలో కూడా అవాంఛనీయ సంఘటనలు జరుగలేదనీ, అక్కడ రోడ్లపై ఏర్పాటుచేయబడిన అడ్డంకులు తొలగింపబడాయనీ పోలీసులు తెలిపారు.

బెల్గాంలో మంగళవారం కూడా మంచినీటి సరఫరా జరుగలేదు. ఆదివారం రాత్రి తుంటరుల చేతల వలితంగా దెబ్బతిన్న పైపుల మరమ్మతులకు కనీసం 10 రోజులు పట్టవచ్చని అధికారులు అన్నారు.

ఇది ఇలావుండగా ఇక్కడికి 19.5. మీ. దూరంలో గల రక్కాన్‌కొప్ప ఇన్‌స్పెక్షన్ బంగ్లాపై సోమవారం రాత్రి 500 మంది దాడి చేసి సామగ్రికి నష్టం కలిగించారని ఇక్కడికి సమాచారం అందింది.

ప్రభుత్వవర్గాలు, కన్నడంలో రిలీజ్ అవిన బోర్డులు తుంటరుల దాడులకు గురిఅవుతున్నాయనీ, ఇంతవరకూ రు. 50 వేలకుపైగా ఆస్తినష్టం జరిగిందని అధికారులు అన్నారు.

శ్రీలంక కాల్పుల్లో ఒక రోజు ఏడుగురి మృతి

మద్రాసు, జూన్ 3:

త్రింకోమలిజిల్లా వల్లిపడి యిడుప్పు గ్రామంలో ఆదివారంనాడు శ్రీలంక సైనికులు జరిపిన కాల్పులో కనీసం ముగ్గురు తమిళపౌరులు మరణించారని అనేకమంది తీవ్రంగా గాయపడ్డారని 'లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలమ్' సంస్థ ఇక్కడి విడుదలచేసిన ప్రకటనలో పేర్కొంది.

ఉత్తర జాఫ్నాలో ఆదివారంనాడు ఒక చిన్న వంతెనను తమిళ తీవ్రవాదులు పేల్చివేయడంతో ఆర్మీట్రక్కు ఒకటి బోల్తాపడి ఆరుగురు సైనికులు గాయపడ్డారు. అతర్వాత సైనికులను తీవ్రవాదులకు మద్దతుగా జరిగిన కాల్పుల్లో నలుగురు మరణించారని 30 మంది గాయపడ్డారని శ్రీలంక అధికార ప్రతినిధి ఒకరు కొలంబోలో చెప్పారు.

దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్ పిల్లలపై చిత్రహింసలు

జొహన్నస్‌బర్గ్, జూన్ 3:

దక్షిణాఫ్రికాలో పారహక్కుల ఉల్లంఘనను నిరోధించేందుకు శ్వేత జాతీయులు నెలకొల్పినసంస్థ "బ్లాక్‌సాష్" సోమవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో నల్లజాతి ప్రజలు నివసించే వట్టణాల్లో పోలీసులు పిల్లలకు ఎలక్ట్రిక్ షాక్‌లు ఇచ్చిన సాక్ష్యం తరచుగా వస్తున్నదని పేర్కొంది.

ఇలా హింసింపబడిన పిల్లలు, యువకులనుంచి ఈ సంస్థ వివిధపూర్వమైన ప్రకటనలు కూడా సేకరించింది. తాము సమ్మెలపై రాళ్ళు విసిరినట్లు ఒప్పుకునే వరకూ ఎలక్ట్రిక్ షాక్‌లు ఇచ్చినట్లు ఒక 13 ఏళ్ళ యువకుడు చెప్పాడు.

సోవియట్ ప్రతినిధి బృందం వియన్నాలో ఉన్న అధికార కేంద్రాన్ని సందర్శించి నివేదిక అందజేస్తుందని కేంద్రం డైరక్టర్ జనరల్ తోస్టన్ బ్లిక్స్ తెలియజేశారు.

